# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
6-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 46

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ముగ్గురు మిత్రులు!



## దక్షిణాది రాష్ట్రాల్లో ప్రభావం చూపాలని కెసిఆర్ వ్యూహం



జగన్మోహన్ రెడ్డి తో పాటు స్టాలిన్ ద్వారా ప్రణాళిక

కానీ ఒక్కొక్కరు స్వరాష్ట్రంలో ఓటమి పాలు


తమిళనాడులో డిఎంకె ఓటమితో నీరుగారిన ఆశలు

దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయాలు ప్రత్యేకంగా ఉంటాయి. ఇక్కడ జాతీయ పార్టీల కంటే ప్రాంతీయ పార్టీల హవా ఎక్కువ. అయితే ప్రాంతీయ పార్టీల పరంగా చూస్తే టిడిపి అధినేత చంద్రబాబు ఎక్కువ కాలం ముఖ్యమంత్రి తో పాటు ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో కొనసాగారు. జాతీయ రాజకీయాల్లో కూడా తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు.

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:**
అయితే అదే ముద్ర చాటుకోవాలని భావించారు కేసీఆర్. తెలంగాణకు తొమ్మిదేళ్లపాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన ఆయన జాతీయ రాజకీయాలను శాసించాలని భావించారు. ఈ క్రమంలో చంద్రబాబు ప్రత్యర్థి జగన్మోహన్ రెడ్డి, తమిళనాడు సీఎం స్టాలిన్ తో మంచి సంబంధాలు నెరుపుతూ వచ్చారు. ఏం నిర్ణయం తీసుకోవాలన్నా ముగ్గురు కలిసే తీసుకునేవారు. తమ రాష్ట్రాల్లో రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా అడుగులు వేసేవారు. కానీ ఒకరి రాజకీయ ప్రయోజనాన్ని మరొకరు కోరుకునేవారు. అయితే ఈ ముగ్గురు నేతలు ఇప్పుడు అధికారాన్ని కోల్పోయారు.

2లో

# బిజెపికి జై కొట్టిన దేశం!



కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు.. ఆ సేతు హిమాచలం.. అన్ని ప్రాంతాల్లో కాషాయం విస్తరించింది. చాలా రోజులపాటు కురుకుడు పడని పశ్చిమ బెంగాల్ గడ్డపై కాషాయ జెండా ఎగిరింది. 15 సంవత్సరాల తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మంగళం పాడారు బెంగాలీ ఓటర్లు. భారీ మెజారిటీతో అక్కడ బిజెపి దూసుకుపోయింది.

29 రాష్ట్రాలకు గాను 20 రాష్ట్రాలు కాషాయ మయం

దేశ జనాభాలో 78% ఎన్డీఏ వైపే

బిజెపి పరంగా 72 శాతం



**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:**
ఈ విజయంతో దేశం ముఖచిత్రం సమూలంగా మారిపోయింది. పశ్చిమ బెంగాల్ తో పాటు అస్సాం.. దక్షిణాదిన ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో కూడా అధికారాన్ని నిలబెట్టుకోవడంతో.. దేశం పై పూర్తి పట్టు సాధించింది భారతీయ జనతా పార్టీ. దేశంలో మొత్తం 29 రాష్ట్రాలు ఉండగా.. 20చోట్ల కాషాయ జెండా ఎగిరింది అంటే బిజెపి ప్రభంజనం ఏ స్థాయిలో ఉందో

మిగతా 3లో

# విజయ్ గెలుపు.. ఏపీలో సంబరాలు!

వైసీపీ మద్దతు స్టాలిన్ కు..డీఎంకేకు అనుకూలంగా ఎలక్షన్ క్యాంపెయిన్

ఇప్పుడు టీవీకే గెలుపుతో మడత పేచి



## ద్రవిడ పార్టీలకు చెక్!

ఆరు దశాబ్దాలుగా ఆ రెండు పార్టీల మధ్య అధికార మార్పిడి

ఏడుసార్లు అన్న డీఎంకే, ఆరుసార్లు డిఎంకె అధికార పగ్గాలు

60 ఏళ్ల తర్వాత తొలిసారిగా ఆనవాయితీని బ్రేక్ వేసిన విజయ్



**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్ :** తమిళనాడులో ద్రవిడ పార్టీల శకం ముగిసిందా? ఆరు దశాబ్దాల రెండు పార్టీల చరిత్రను విజయ్ టీవీకే వెనక్కి నెట్టిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. తమిళనాడు పేరు చెప్పగానే ద్రవిడ పార్టీల

మిగతా 3లో



## ఆ 'విజయం' వెనుక పవన్!

ఏపీ డిప్యూటీ సీఎం ఎంట్రీ తోనే డీఎంకే దూకుడుకు కళ్లెం

సనాతన ధర్మ నినాదంతోనే ఆ పార్టీ పతనం

పరోక్షంగా అది టీవీకేకు ప్రయోజనం

3లో



## హైదరాబాద్‌లో బీఏఎస్ఎఫ్ గ్లోబల్ సర్వీస్ హబ్

తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం

2లో

# పశ్చిమ బెంగాల్ కొత్త సీఎం ఎవరు?!

## భారీగా ఆశావహులు



ముందంజలో సువెందు అధికారి

దిలీప్ ఘోష్ తో పాటు సుకాంత మజుందార్ పేర్లు

హై కమాండ్ ది తుది నిర్ణయం

రంగంలోకి అమిత్ షా

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ఎవరు? బిజెపి హై కమాండ్ ఎవరి వైపు మొగ్గు చూపుతోంది? సీఎం పదవి వరించేది ఎవరికి? మమతా బెనర్జీ తర్వాత సారథ్య బాధ్యతలు ఎవరికి దక్కుతాయి? దేశ రాజకీయాల్లో దీనిపైన ఆసక్తికర చర్చ నడుస్తోంది. ప్రముఖంగా ఓ ముగ్గురి పేరు వినిపిస్తోంది. వీరిలో ఒకరికి ముఖ్యమంత్రి పదవి ఖాయమని తెలుస్తోంది.



**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** మమతా బెనర్జీని ఓడించిన సువెందు 15 ఏళ్ల కృషి ఫలితంగా పశ్చిమ బెంగాల్లో విజయం సాధించింది భారతీయ జనతా పార్టీ. బలమైన వ్యూహాలతో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ను మట్టికరిపించింది. అయితే కాబోయే బిజెపి ముఖ్యమంత్రి ఎవరు?

2లో

## తమిళనాట కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు

7న ప్రమాణం చేస్తామని ప్రకటించిన టివికె

గవర్నర్‌కు లేఖ రాసిని టివికె చీఫ్ విజయ్




**చెన్నై,(క్రైమ్ మిర్రర్):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తోంది.

2లో

## ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి దుర్మరణం

రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి (76) దుర్మరణం చెందారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో

## ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా

ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే

ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు

నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమే

పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ప్లాంట్‌లకు సరఫరా

ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి

3లో

# పశ్చిమ బెంగాల్ కొత్త సీఎం ఎవరు?!

(మొదటి పేజీ తరువాయి)

అనే దానిపై బలమైన చర్చ నడుస్తోంది. అయితే ప్రముఖంగా సువెందు అధికారి పేరు వినిపిస్తోంది. ఒకప్పుడు మమతా బెనర్జీకి నమ్మిన బంటుగా ఉండేవారు సువెందు అధికారి. 2020లో తృణమూల్ కాంగ్రెస్ ను వీడి బిజెపిలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీని ఓడించి జెయింట్ కిల్లర్ గా నిలిచారు. తాజా ఎన్నికల్లో సైతం భవానిపురం నియోజకవర్గం లో మమతా బెనర్జీని దారుణంగా ఓడించారు. 15వేల ఓట్ల తేడాతో మట్టి కరిపించారు. అందుకే ఈసారి సువెందు అధికారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఆయనకు ఆర్ఎస్ఎస్ మద్దతు లేదని కూడా విశ్లేషణలు వస్తున్నాయి. కానీ రెండు చోట్ల గెలిచిన ఆయన వైపే బీజేపీ హై కమాండ్ మొగ్గు చూపుతున్నట్లు ప్రచారంలో ఉంది.

**జాబితాలో ప్రముఖులు..**

బెంగాల్ బిజెపి మాజీ అధ్యక్షుడు దిలీప్ ఘోష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రాష్ట్రంలో బిజెపి వ్యాప్తిలో ఆయన కీలకపాత్ర పోషించారు. సంస్థాగత అనుభవం ఆయన సొంతం. బిజెపి సిద్ధాంతాలను పాటించే నాయకుడిగా గుర్తింపు ఉంది. అందుకే ఆయనను గట్టి పోటీదారుడుగా భావిస్తున్నారు విశ్లేషకులు. మరోవైపు బిజెపి ప్రముఖుల్లో ఒకరైన సుఖంత మజుందార్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది ఆయనకు. కేంద్ర నాయకత్వంతో ఉన్న సఖ్యత కారణంగా ఆయనకు ముఖ్యమంత్రి పదవి అప్పగిస్తారని ప్రచారంలో ఉంది. మరో సీనియర్ నేత షమిక్ భట్టాచార్య పేరు కూడా వినిపిస్తోంది. పార్టీలో ఏకాభిప్రాయాన్ని సాధించే వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉంది. మిగతా వారి మాదిరిగా ఆయనకు పాపులారిటీ లేదు కానీ.. సీనియారిటీతో పాటు అనుభవం దృష్ట్యా ఆయన పేరు కూడా సీఎం రేసులో ఉంది. అయితే అన్ని రకాల సమీకరణలను హైకమాండ్ పరిగణలోకి తీసుకోనుంది. కులంతో పాటు సామాజిక ప్రాతినిధ్యం, సంస్థాగత బలం, కేంద్ర నాయకత్వ వ్యూహం వంటివి సీఎం అభ్యర్థిని నిర్ణయించనున్నాయి పశ్చిమ బెంగాల్ లో..

# ముగ్గురు మిత్రులు!

తొలుత కేసిఆర్ ఓటమి.. 2023 ఎన్నికల్లో కేసీఆర్ ఓటమి చవి చూశారు. అంతకుముందు 2014, 2018 ఎన్నికల్లో విజయం సాధించారు కేసీఆర్. తెలంగాణ సెంటిమెంట్తో అధికారంలోకి వచ్చిన ఆయన జాతీయ రాజకీయాల్లో ప్రవేశించాలన్న కోరికతో తన పార్టీని భారత రాష్ట్ర సమితిగా మార్చేశారు. దీంతో తెలంగాణ సెంటిమెంట్ అనేది పక్కకు వెళ్లిపోయింది. కెసిఆర్ కు ఓటమి తప్పలేదు. అయితే రాజకీయాల్లో సీనియర్ నేతగా అటు జగన్మోహన్ రెడ్డికి, ఇటు స్టాలిన్ కు దిశా నిర్దేశం చేసేవారు కెసిఆర్. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలతో జాతీయ పార్టీల ను ఒక ఆట ఆడించ వచ్చని అనుకున్నారు. కానీ ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది.

**తరువాత జగన్ వంతు..**

2024 ఎన్నికల్లో ఏపీలో జగన్మోహన్ రెడ్డి ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి గెలుస్తారని కెసిఆర్ జోస్యం చెప్పారు. తాను ఓడిపోయిన ఏపీలో తన మిత్రుడు గెలుస్తాడు అని ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో జగన్ గెలిస్తే కనీసం తన స్నేహితుడి ద్వారా ఆయన రాజకీయం చేయవచ్చు అని కెసిఆర్ భావించారు. అయితే ఏపీలో జగన్మోహన్ రెడ్డి పార్టీ దారుణంగా ఓడిపోయింది. కనీసం డిపాజిట్లు కూడా దక్కలేదు. అయితే ఈ పరిణామం జగన్మోహన్ రెడ్డికి మాత్రమే కాదు.. కెసిఆర్ కు కూడా షాక్. అయితే ఆంధ్ర ప్రజలతో పాటు రాష్ట్రాన్ని విపరీతంగా ద్వేషించే వారు కేసీఆర్. అటువంటి నేతతో జగన్మోహన్ రెడ్డి స్నేహాన్ని ఏపీ ప్రజలు సహించలేదు కూడా. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమికి కేసిఆర్ కూడా ఒక కారణం అన్న విశ్లేషణ ఉంది.

**స్టాలిన్ తో సంపూర్ణ ఓటమి**

తాజాగా తమిళనాడులో స్టాలిన్ ఓడిపోయారు. 2021లో అధికారంలోకి వచ్చిన స్టాలిన్ బాగానే పాలించారన్న పేరు వచ్చింది. మరోసారి తమిళనాడు ప్రజలు స్టాలిన్ కు అవకాశం ఇస్తారని అంతా భావించారు. ఎగ్జిట్ పోల్స్ తో పాటు సర్వేలు కూడా అదే తేల్చి చెప్పాయి. అయితే అటు కెసిఆర్ తో పాటు జగన్మోహన్ రెడ్డి తమ స్నేహితుడు స్టాలిన్ పై ఆశలు పెట్టుకున్నారు. తాము ఓటమి చవిచూసినా.. తమ స్నేహితుడు నెగ్గుకొస్తాడని భావించారు. కానీ స్టాలిన్ కు ఓటమి ఎదురయింది తమిళనాడులో. దీంతో ఈ ముగ్గురి స్నేహితుల కథ సుఖాంతం అయింది. అయితే ఈ ముగ్గురు రాజకీయంగా స్నేహితులే కానీ.. బయటపడని మిత్రులు. కానీ ఒక్కొక్కరి ఓటమి వారిలో నైరాస్యాన్ని పెంచేసింది.

# ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి దుర్మరణం

మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై తమిళ, తెలుగు, మలయాళంలో ఎన్నో విజయవంతమైన చిత్రాలను ఆయన నిర్మించారు. పలు సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేశారు. 'రంగం' ఫేమ్ హీరో జీవా.. ఆర్‌బీ చౌదరి తనయుడే. మరో తనయుడు రమేశ్ 'విద్యార్థి' చిత్రంలో హీరోగా నటించారు. వీరితోపాటు మరో ఇద్దరు కుమారులున్నారు. రాజస్థానీ అయిన ఆర్‌బీ చౌదరి 1950లో మద్రాసులో జన్మించారు. పూర్తి పేరు రతన్‌లాల్ భగత్‌రామ్ చౌదరి. సినిమాల్లోకి రాకముందు స్టీల్, జ్యువెల్లరీ తదితర వ్యాపారాలు నిర్వహించారు. ఆయన నిర్మించిన తొలి సినిమా 'ఆదిపాపమ్' (మలయాళం). 1988లో విడుదలైంది. 1990లో 'పుదు వసంతం'తో కోలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. 'నవ వసంతం' పేరుతో తెలుగులో రీమేక్ చేశారు. 'సుస్వాగతం'తో ఘన విజయాన్ని అందుకున్నారు. అది మొదలు 'సూర్యవంశం', 'రాజా', 'శీను', 'నువ్వు వస్తావని', 'నిన్నే ప్రేమిస్తా', 'ప్రియమైన నీకు', 'శివరామరాజు', 'గోరింటాకు', 'సంక్రాంతి'.. ఇలా కుటుంబమంతా కలిసి చూడదగ్గ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. 'శుభాకాంక్షలు'లాంటి హిట్ సినిమాలకు సమర్పకుడిగానూ వ్యవహరించారు. టాలీవుడ్‌లో రీమేక్ సినిమాలతోనే ఆర్‌బీ చౌదరి ఎక్కువగా విజయాలు అందుకున్నారు. దీనికి గల కారణాన్ని ఓ సందర్భంలో తెలిపారు. తనకు తమిళం బాగా వచ్చు కాబట్టి తొలుత కోలీవుడ్‌లో నిర్మిస్తానని, వాటిలో తెలుగు ప్రేక్షకులను మెప్పించే అంశాలుంటే తప్పక రీమేక్ చేస్తుంటానని చెప్పారు. సూపర్‌గుడ్ ప్రొడక్షన్స్, సూపర్‌గుడ్ కంబైన్స్, మెగా సూపర్ గుడ్‌ఫిల్మ్స్.. బ్యానర్ల పేర్లు మారినా ఆయన సినిమాల్లోని వినోదం మాత్రం తగ్గలేదు. ఆయన నిర్మాణంలో గతేడాది 99వ సినిమా 'మకుటం' మొదలైంది. ఇందులో విశాల్ హీరో.

# హైదరాబాద్‌లో బీఏఎస్ఎఫ్ గ్లోబల్ సర్వీస్ హబ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్‌లో జర్మనీకి చెందిన అంతర్జాతీయ దిగ్గజం బీఏఎస్ఎఫ్ గ్లోబల్ సర్వీస్ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వానికి కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 3,000 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు సంస్థ ప్రతినిధులు లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించనున్నట్లు ప్రకటించారు. ఈ హబ్ ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్ సేవలకు వ్యూహాత్మక కేంద్రంగా పని చేయనుంది. గ్లోబల్ సర్వీస్ డెలివరీ నెట్‌వర్క్‌కు హైదరాబాద్ కీలక కేంద్రంగా మారనుంది. 160 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ అంతర్జాతీయ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి ద్వారా తన సేవలను మరింత విస్తరించనుంది. తెలంగాణలో మరో మెగా గ్లోబల్ కంపెనీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడంపై ప్రభుత్వం సంతోషం వ్యక్తం చేసింది. హైదరాబాద్‌పై అంతర్జాతీయ కంపెనీల నమ్మకం మరింత పెరుగుతోందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం నాడు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జర్మన్ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ ల సమక్షంలో బిఏఎస్ ఎఫ్ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు టోబియాస్ డ్రాట్ తెలంగాణ లైఫ్‌సైన్సెస్ సీఈఓ సర్వేశ్ సింగ్ కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేసారు. సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ ఏడాది 100 జిసిసిల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు.

# విజయ్ గెలుపు.. ఏపీలో సంబరాలు!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** తమిళనాడులో విజయ్ గెలిచారు. కానీ ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేసుకుంటోంది. జగన్మోహన్ రెడ్డి మద్దతుతోనే తమిళనాడులో విజయ్ విజయం సాధించారు అన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అభిప్రాయం. దీనికి గట్టిగానే కౌంటర్ ఇస్తున్నాయి కూటమి పార్టీలు. సొంత రాష్ట్రంలో గెలవలేరు కానీ.. పక్క రాష్ట్రంలో ప్రభావం చూపుతున్నారట.. అంటూ ఎద్దేవా చేస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇవేవీ పట్టించుకోవడం లేదు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో విజయ్ జగన్మోహన్ రెడ్డి ఫోటో చూపారు అంటూ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది.

**క్రెడిట్ చోరీకి ఆరాటం..**

ఇప్పటివరకు ఏపీలో ఎటువంటి అభివృద్ధి జరిగినా.. కొత్త ప్రాజెక్టు వచ్చినా అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గొప్పతనంగా చెప్పుకుంటూ వచ్చింది ఆ పార్టీ. క్రెడిట్ కోసం చాలా రకాలుగా ఆరాటపడింది. చాలా సందర్భాల్లో కూడా చూసాం. కానీ ఇప్పుడు పక్క రాష్ట్రంలో విజయ్ గెలుపును కూడా తన ఖాతాలో వేయాలనుకోవడం మాత్రం విమర్శలకు తావిస్తోంది. సోషల్ మీడియా వేదికగా కౌంటర్ ప్రారంభం అయింది. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి గతంలో స్టాలిన్తో సన్నిహితంగా ఉండేవారు. అన్నింటికీ మించి స్టాలిన్ కు మద్దతుగా వైసిపి మాజీమంత్రి రోజా ప్రచారం చేశారు. ఒకవైపు డీఎంకేకు మద్దతుగా ప్రచారం చేసి.. ఇంకోవైపు టీవీకే పార్టీ గెలుపు వెనక జగన్ ఉన్నారని చెప్పడం ఏమిటనేది ఇప్పుడు వైసీపీకి ఎదురవుతున్న ప్రశ్న. కానీ ఇవేవీ పట్టించుకోకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అదే పనిగా ప్రచారం చేస్తోంది.

**స్టాలిన్ తో సంబంధాలు**

తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్ తో జగన్మోహన్ రెడ్డికి మంచి సంబంధాలే ఉన్నాయి. జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి స్టాలిన్ వచ్చారు. స్టాలిన్ ప్రమాణ స్వీకారానికి తన ప్రతినిధులను పంపారు జగన్. తాజాగా ఎన్నికల ప్రచారంలో రోజా పాల్గొన్నారు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి మాదిరిగానే తమిళనాడులో స్టాలిన్ పాలన సాగించారని చెప్పుకున్నారు. అయితే స్టాలిన్ పార్టీ ఓడిపోవడంతో మడత పేచి వేస్తూ మాట్లాడుతున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. విజయ్ గెలుపు వెనుక జగన్మోహన్ రెడ్డి ఉన్నారంటూ కొత్త ప్రచారం చేస్తున్నారు.

**రంగంలోకి పెద్దిరెడ్డి..**

అయితే చెన్నైలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ క్యాంపెయిన్ కూడా డీఎంకే మద్దతుగా నిర్వహించినట్లు ఒక ప్రచారం ఉంది. దీనికి సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సారథ్యం వహించినట్లు కూడా టాక్ నడుస్తోంది. అక్కడ రెడ్డి సామాజిక వర్గాల ప్రతినిధులతో, అక్కడే స్థిరపడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పెద్దిరెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకేకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు స్టాలిన్ తో జగన్మోహన్ రెడ్డికి సంబంధాలు, ఇంకోవైపు బాహటంగానే మాజీ మంత్రి రోజా ప్రచారం, మరోవైపు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎలక్షన్ క్యాంపెయిన్ ఇలా అన్ని డీఎంకేకు అనుకూలంగా చేశాయి వైసీపీ శ్రేణులు. కానీ ఒక ఫోటో పెట్టి ఇప్పుడు విజయ్ మావాడే అంటూ భుజాలు తడుముకోవడం మాత్రం విమర్శలకు తావిస్తోంది.

# చురుకుగా రబీ ధాన్యం సేకరణ

## మిల్లుల వద్ద అన్‌లోడింగ్ పెంచాలి

## ధాన్యం తరలించేందుకు లారీలు పెంచాలి

## నల్లగొండలో ఆకస్మికి పర్యటన చేసిన స్టీఫెన్ రవీంద్ర

నల్లగొండ,మే5: రబీ ధాన్యం సేకరణలో భాగంగా మిల్లుల వద్ద అన్‌లోడింగ్ పెంచాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశించారు. అన్‌లోడింగ్ తోపాటు, వెహికల్ రోటేషన్, కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించడం,లారీలు, హమాలీలను పెంచాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, పెద్దకాపర్తి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెదకాపర్తి కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన దాన్యం వివరాలు, హమాలీలు, ,ట్రక్ షీట్లు, మిల్లుల ట్యాగింగ్ చేసిన వాహనాలు,టార్పాలిన్లు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, కేంద్రం నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కాగా ఇప్పటివరకు ఈ కేంద్రానికి 25 వేల క్వింటాళ్ల దాన్యం వచ్చిందని, ఇందులో 7000 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందని, ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తి చేశామని, ఇంకా కొనుగోలు కేంద్రంలో 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉన్నట్లు అధికారులు వివరించారు. పెదకాపర్తి కేంద్రం పెద్ద సెంటర్ అయినందున అన్ని పెద్ద సెంటర్లలో 10 నుండి 20 వరకు ఎక్స్ట్రా లారీలు ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సివిల్ సప్లై కమిషనర్ కు వివరించారు. హమాలీల కొరత లేకుండా మిల్లర్లకు ముందే సమాచారం ఇవ్వడం జరిగిందని, ఒక్కొక్క కొనుగోలు కేంద్రంలో 30 వరకు హమాలీలు ఉన్నారని, అదేవిధంగా మిల్లుల్లో సైతం 30 నుండి 35 వరకు హమాలీలను ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ కమిషన్ మాట్లాడుతూ ట్యాబ్ ఎంట్రీ నూటికి నూరు శాతం కావాలని, కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు డ్రయ్యర్లు, శుభ్రపరిచే విధానాలను అడిగి తెలుసుకున్నారు.

# తమిళనాట కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

**చెన్నై, (క్రైమ్ మిర్రర్):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తోంది. పార్టీ అధినేత విజయ్ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక కావడంతో ఈనెల 7న కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకర కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అనూహ్యంగా 108 స్థానాల్లో విజయం సాధించిన ప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కించుకోలేకపోయింది. మెజారిటీకి మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం ఉంది. టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా ఉందని వినిపిస్తోంది. వామపక్ష పార్టీలు సైతం టీవీకే నేతలతో సంప్రదింపులు సాగించనున్నట్టు చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్-5, వీసీకే-2, సీపీఐ-2, సీపీఎం-2 సీట్లు గెలుచుకున్నాయి. ఐయూఎంఎల్, డీఎండీకే, పీఎంకే పార్టీలను నుంచి కూడా టీవీకేకు మద్దతు లభించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కాగా, ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌కు విజయ్ మంగళవారంనాడు లేఖ రాసినట్టు తెలుస్తోంది. మెజారిటీ నిరూపించు కునేందుకు రెండు వారాలు గడువివ్వాలని ఆ లేఖలో కోరినట్టు సమాచారం. మరోవైపు, ఓటమి నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. గవర్నర్‌ను కలిసి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. దానిని గవర్నర్ వెంటనే ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని స్టాలిన్‌ను గవర్నర్ కోరారు.

# ఆ 'విజయం' వెనుక పవన్!

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** తమిళనాడులో విజయ్ గెలిచారు. కానీ ఆ గెలుపునకు కారణం వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి అంటూ ఆ పార్టీ శ్రేణులు ప్రచారం చేసుకుంటున్నాయి.. కానీ తమిళనాడులో డిఎంకె హవాకు చెక్ పెట్టింది మాత్రం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని అక్కడి విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. సనాతన ధర్మ నినాదంతో పవన్ కళ్యాణ్ తమిళనా డులో డీఎంకేను దారుణంగా దెబ్బతీశారని.. దాని ఫలితంగానే ఆ పార్టీ దెబ్బతిందని.. డీఎంకేను విభేదించిన ఓటర్లు టీవీకే వైపు ఏకీకృతం అయ్యారని విశ్లేషణలు మొదలయ్యాయి. విజయ్ కు నేరుగా పవన్ మద్దతు తెలపకపోవచ్చు కానీ.. పరోక్షంగా సహాయపడినట్టేనని ఎక్కువమంది వ్యాఖ్యానిస్తున్నారు. సనాతన ధర్మ నినాదంతో తమిళనాడు రాజకీయ తుట్టను కదిపింది మాత్రం వన్ అండ్ ఓన్లీ పవన్ కళ్యాణ్ అన్న వారు ఎక్కువ మంది ఉన్నారు.

**తమిళనాడు పై ఫోకస్..**

ఏపీలో జరిగిన పరిణామాల నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. సనాతన ధర్మ పరిరక్షణ నినాదాలు ఇచ్చారు. ఇతర మతాలకు మాదిరిగానే హిందూ ధర్మ పరిరక్షణకు ఒక బలమైన వ్యవస్థ కావాలని ఆకాంక్షించారు. అయితే ఆ పిలుపును వ్యతిరేకించారు తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్. అయితే ఆ వ్యాఖ్యలను తిప్పి కొట్టారు పవన్ కళ్యాణ్. అప్పటినుంచి తమిళనాడులో హిందువుల్లో ఒక రకమైన అభిప్రాయం ఏర్పడింది. అప్పటినుంచి డిఎంకెను వారు వ్యతిరేకించడం ప్రారంభించారు.



అదే సమయంలో హిందూ ఓట్లు ఏకీకృతం అయి టీవికే కు లాభం చేసింది. పొలిటికల్ గా విజయ్ నిలదుక్కుకునేందుకు ఆ పరిణామం ఒక కారణం.

**ఆలయాల సందర్శన..**

తమిళనాడులో తరచూ హిందూ ఆలయాలను సందర్శించేవారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. అక్కడ ఓ కొండపై దీపం వెలిగించే క్రమంలో వివాదం తలెత్తింది. న్యాయస్థానం సైతం తీర్పు ఇచ్చింది. దానిని అమలు చేయలేదు డీఎంకే ప్రభుత్వం. పైగా న్యాయమూర్తి పై అభిశంసన అంటూ హడావిడి చేశారు డీఎంకే నేతలు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ సైతం స్పందించారు. తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హిందూ సమాజం పై అది తీవ్ర ప్రభావం చూపింది. డీఎంకే ప్రభుత్వంపై హిందూ వ్యతిరేక ముద్ర పెరగడానికి కారణమైంది. పరోక్షంగా అన్న డీఎంకే కంటే కొత్త పార్టీ అయినా టీవీకేకు కలిసి వచ్చింది. అలా విజయ్ విజయంలో పవన్ కళ్యాణ్ ఒక భాగం. కానీ ఏపీలో సోషల్ మీడియాలో అవకాశవాద ప్రచారానికి అలవాటు పడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆ క్రెడిట్ జగన్ ఖాతాలో వేయాలని చూస్తోంది. తమిళనాడు రాజకీయ విశ్లేషకులు మాత్రం ఈ క్రెడిట్ ను పవన్ కళ్యాణ్ కు ఇస్తున్నారు.




# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి



రాజన్నసిరిసిల్ల,మే5(ఆర్ఎన్ఎ): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామాంలోని పంతులుగారి తోటలో బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటేడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షతకు నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేవలం కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగిలిన వాటి విషయంలో కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్రం సేకరించిన ప్రతి గింజను కేంద్రమే సేకరించి సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులను నిర్మించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు అనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు. వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ వరి గడ్డిని ముడిసరుకుగా ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బృహత్తర ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం కార్యరూపంలోకి తెస్తోందన్నారు. సాధారణంగా పంట కోతల అనంతరం రైతులు పొలాల్లోనే గడ్డిని కాల్చివేయడం వల్ల వాతావరణం కలుషితమై ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోతున్న తరుణంలో, ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి రక్షణ కలగడమే కాకుండా, రైతులకు వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందిన దేశాల బాటలో మన రైతాంగం కూడా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. సమాజానికి ఆహారాన్ని అందించే రైతు, ఆరోగ్యకరమైన గాలిని కూడా అందించాలనే ఉద్దేశంతో పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ఎ÷-లాంట్‌లకు సరఫరా చేయాలని కోరారు. మరోవైపు, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంట మార్పిడి విధానాన్ని రైతులు పాటించాలని కోరారు. కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించిన ప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర (ఓ÷ూఖ) కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు పక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పుట చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.



## వరి పత్తికి ప్రత్యామ్నాయంగా ఆల్ఫామ్స్ సాగుకు సర్కార్ భారీ సబ్సిడీలు..

**కోదాడ మే 05 ( క్రైమ్ మిర్రర్ ):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉద్యనవన శాఖ వారు మంగళవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామపంచాయతీ గ్రామ కార్యాలయంలో గ్రామ సర్పంచి మందుల నాగయ్యఅధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ దేశంలోనే ఆయిల్ ఫామ్ హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.20 26 ఏప్రిల్ రాష్ట్రంలో 2.72 లక్షల ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఆయిల్ ఫామ్ తోటలో సాగులో ఉన్నాయి. రాబోయే నాలుగేళ్లలో పది లక్షల ఎకరాలకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మరో 35 హెక్టార్ లో కొత్త తోటలో పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎంపీడీవో ఇస్సాక్ హుస్సేన్, ఎంపీవో హెచ్ ఈవో,సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ ఉద్యానవన శాఖ అధికారులు గ్రామ రైతులు పెద్దలు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో



**కోదాడ మే 05 క్రైమ్ మిర్రర్ :** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య అధ్యక్షతన కోదాడ ఎంపీడీవో ఇస్సాక్ హుస్సేన్ తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో కూలీల హాజరు పనుల కొలతలు రికార్డుల నిర్వహణవేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపీడీవో ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ ఎం పి ఓ, కోదాడ పీ ఎస్ సి ఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ఫీల్డ్ ఆఫీసర్ బిక్షం, ఉపాధి హామీ కూలీలు హుస్సేన్ బుజ్జియా వీరబాబు మసిపోయిన రాములు తదితరులు పాల్గొన్నారు

## ద్రవిడ పార్టీలకు చెక్!

పాలన గుర్తుకు వస్తుంది. తమిళనాడు ను గత ఆరు దశాబ్దాలుగా డీఎంకే, అన్నా డీఎంకే మాత్రమే పాలించాయి. 1967లో అన్నాదురై నుంచి మొదలుకొని ప్రస్తుతం ఎంకే స్టాలిన్ వరకు.. ఆ రెండు పార్టీలే శాసిస్తూ వస్తున్నాయి. దేశ రాజకీయాలను ఏలిన కాంగ్రెస్, బిజెపిలు సైతం తమిళనాడు ను టచ్ చేయలేకపోయాయి. కేవలం అధికార పార్టీలకు అవి మిత్రపక్షులుగా మాత్రమే మెలిగాయి. కానీ పార్టీ ఏర్పాటు చేసిన రెండేళ్ల వ్యవధిలోనే ఆ రెండు పార్టీలను చిత్తు చేసి తమిళనాడులో అధికారాన్ని హస్తగతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు విజయ్.

**ఇప్పటివరకు మూడుసార్లు కాంగ్రెస్..**

దేశానికి 1947లో స్వాతంత్రం వచ్చింది. అటు తరువాత జరిగిన ఎన్నికల్లో తమిళనాడులో 1952 నుంచి వరుసగా మూడుసార్లు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. కానీ 1967లో డీఎంకే ఏర్పాటు అయిన తర్వాత ఆ పార్టీ తొలిసారి అధికారంలోకి వచ్చింది. అన్నా దురై మొట్టమొదటి డిఎంకె ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. అన్నా దురై తరువాత కరుణానిధి డీఎంకే తరఫున ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే అప్పటివరకు డిఎంకెలో ఉన్న ఎంజి రామచంద్రన్ విడిపోయి అన్నా డిఎంకెను ఏర్పాటు చేశారు. అధికారంలోకి రాగలిగారు. అనంతరం మళ్లీ కరుణానిధి డిఎంకె అధికారంలోకి వచ్చి ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అటు తరువాత జయలలిత, పన్నీరు సెల్వం, పలని స్వామి, ఎంకే స్టాలిన్ ముఖ్యమంత్రులు అయ్యారు. ఆరు దశాబ్దాలుగా ఆ రెండు పార్టీల మధ్య మాత్రమే అధికార మార్పిడి జరిగింది. కానీ 1967 తర్వాత తొలిసారిగా ఇప్పుడు విజయ్.. ఆ రెండు పార్టీలను అధికారం నుంచి దూరం చేస్తూ టీవీకే పార్టీని గెలిపించుకున్నారు.

**బలంగా నాటుకున్న సిద్ధాంతం..**

తమిళనాడులో ద్రవిడ సిద్ధాంతం బలంగా నాటుకుంది. ద్రవిడ ఉద్యమ పార్టీలుగా, సాంఘిక సంస్కరణ సారథులుగా, తమిళ భాష పరిరక్షకులుగా, ఉత్తర భారత ఆధిపత్యాన్ని సవాల్ చేయడంలో.. డీఎంకే తో పాటు అన్న డీఎంకే పార్టీలు ముందు వరుసలో నిలిచాయి. తమిళనాడులో ఇప్పటివరకు అన్నాడీఎంకే ఏడుసార్లు, డీఎంకే ఆరుసార్లు అధికార పగ్గాలు చేపట్టాయి. మరో పక్షానికి అవకాశం ఇవ్వలేదు. కానీ తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో ఈ పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. సినీ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే వాయువేగంతో దూసుకెళ్లింది. ఆరు దశాబ్దాల తరువాత ద్రవిడ పార్టీలకు అతీతంగా.. ఒక కొత్త పార్టీ దూసుకు రావడం విశేషం. 1967లో జాతీయ పార్టీల హవా ఎలా ముగిసిందో.. ఇప్పుడు ద్రవిడ పార్టీల పరంపరకు టీవీ కే విజయ్ అడ్డుకట్ట వేశారు. 1977లో ఎన్టీఆర్ ఆరోగ్యంలోని అన్నాడీఎంకే సాధించిన 30.4% ఓటు శాతాన్ని.. విజయ్ నేతృత్వంలోని టీవీకే 34.92 శాతంతో అధిగమించింది.

## బిజెపికి జై కొట్టిన దేశం!

(మొదటి పేజీ తరువాయి)

అర్థం చేసుకోవచ్చు. ఉత్తరాన 3, దక్షిణాది రాష్ట్రాల్లో నాలుగు, ఈశాన్యంలో ఒకటి, తూర్పున ఒక రాష్ట్రం మినహా.. మిగతావన్నీ బిజెపి ఖాతాలో పడ్డాయి.

**ఆ తొమ్మిది రాష్ట్రాలు తప్ప..**

29 రాష్ట్రాలు ఉన్న విశాల భారతదేశం మనది. అందులో జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరాం, ఝార్ఖండ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు.. మినహా మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో బిజెపి జెండా పాతింది. దేశం మొత్తం భూభాగంలో 72 శాతం.. దేశ జనాభాలో 78 శాతాన్ని ఆవహించింది. అక్షరాల 100 కోట్ల మందికి పైగా ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపారు. దేశ విస్తీర్ణంలో మూడో వంతు భాగానికి పైగా బీజేపీకి హస్తగతం అయింది. ప్రముఖ మ్యాగజైన్ ఇండియా టుడే ఓ మ్యాప్ ను కూడా ప్రచురించింది.

**అప్పటికి కేవలం ఎనిమిది మాత్రమే..**

2014లో నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. ఆ సమయానికి దేశంలో కేవలం ఎనిమిది రాష్ట్రాల్లో మాత్రమే బిజెపి అధికారంలో ఉంది. హర్యానా, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్గడ్ జార్ఖండ్, గోవా, నాగాలాండ్లో మాత్రమే బిజెపి అధికారంలో ఉంది. ఏ క్షణంలో అయితే ప్రధాని నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేశారో.. నాటి నుంచి ఒక్కో రాష్ట్రం బిజెపికి హస్తగతం అవుతూ వచ్చింది. ఇప్పుడు ఏకంగా ఆ సంఖ్య 20 కి చేరింది. 2014లో దేశ విస్తీర్ణంలో 34% బిజెపి ఆవహించింది. అప్పట్లో దేశ జనాభాలో 25 శాతం మంది ఆ పార్టీకి పట్టం కట్టారు. 2018 నాటికి మాత్రం ఆ శాతం 75 కు చేరుకుంది. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిసే సరికి దాదాపు సంపూర్ణ మద్దతు దిశగా బిజెపి చేరుకుంది. అయితే ఎన్డీఏ పరంగా 72 కాగా.. బిజెపికి సొంతంగా 78 శాతం మంది జై కొట్టారు. ఇదేం చిన్న విషయం కాదు.

# మహేశ్వరంలో చీకట్లో రాజ్యమేలుతున్న మట్టి మాఫియా.....!

**కోట్లు విలువచేసే మట్టిని అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియా...?**

**అసైన్ భూములను టార్గెట్ చేస్తు మట్టిని తవ్వకాలు చేపడుతున్న మాఫియా...**

**దర్జాగా మట్టిని తరలిస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు, పోలీసులు దృష్టి పెట్టాలని డిమాండ్ ...**

**మట్టి మాఫియాపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్...!**

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే.... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.**

**మహేశ్వరం ప్రతినిధి ( క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండల పరిధిలో చీకట్లో రాజ్యమేలుతున్న మట్టి మాఫియా.. అసైన్డ్ భూములను టార్గెట్ చేస్తూ చీకటి వ్యాపారం నడిపిస్తున్న అక్రమార్కులు. దుబ్బచర్ల, ఎన్టీఆర్ తండా, కొత్త తండా, గంగారం, ఉప్పుగడ్డ తండా, కావలోని భాయ్ తండా సమీపంలోని అసైన్డ్ భూములలో ప్రతిరోజు అర్ధ రాత్రి కాగానే మట్టి మాఫియా మేల్కొంటుంది యదేచ్ఛగా మట్టి దందాలను నడుపుతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో మట్టి దందాను నిర్వహిస్తుంటే అధికారులు, పోలీసులు పట్టించుకోకపోవడంపై ప్రజలు, రైతులు అసహనం వ్యక్తపరుస్తున్నారు. రాత్రి సమయంలో మట్టి టిప్పర్లు నడుపుతుంటే పోలీస్, పెట్రోలింగ్ ఎస్ ఓ టి నిఘా సంస్థలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున మట్టి దందా నడుస్తుంటే





చూసి చూడనట్లు అధికారులు వ్యవహరించడంతో మట్టి దందా వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారనే సందేహాలు కలుగుతున్నాయి. ఉప్పుగడ్డ తండా, కావలోని భాయి తండా అసైన్డ్ భూములలో ప్రతిరోజు వందల కొద్ది మట్టి టిప్పర్లు తిరుగుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసైన్డ్ భూములలో పెద్ద ఎత్తున మట్టి దందాలు జరుగుతున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని విక్రయిస్తున్నారు. అసైన్డ్ భూములను అడ్డగా మార్చుకొని మట్టి తవ్వకాలను జోరుగా నడిపిస్తున్న వ్యాపారస్తులు. రాత్రి 9,10 గంటల సమయంలో భారీ వాహనంలో హిటాచ్చిని తెచ్చి అసైన్డ్ భూములలో మట్టిని తవ్వి తిప్పర్లతో తరలిస్తున్నారని సమాచారం.. ఉదయం 6 గంటల లోపు తిరిగి భారీ వాహనంలో హిటాచ్చిని తిరిగి తరలించడం ఆనవాయితిగా జరుగుతుంది. కోట్లకు కోట్ల విలువ చేసి మట్టిని తరలిస్తున్న అధికారులు, పోలీసులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారనే సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాత్రిపూట భారీ టిప్పర్లతో మట్టి వ్యాపారాలను నడుపుతున్నారని అంటున్నారు. ఉప్పుగడ్డ తండా, కావలోని భాయ్ తండా, మన్ సాన్ పల్లి, దుబ్బచెర్ల, పెంద్యాల గ్రామస్తులు మట్టి టిప్పర్ల శబ్దాలతో రాత్రిపూట బెంబేలెత్తిపోతున్నారు. వ్యాపారస్తులు వారి ధన బలంతో అధికారులను లో బరుచుకొని మట్టి వ్యాపారాలను కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో ధ్వని, వాయు కాలుష్యంతో తండా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు కఠినంగా వ్యవహరిస్తేనే ఈ మట్టి దందాకు బ్రేకులు వేయవచ్చని ప్రజలు విశ్వసిస్తున్నారు.



**విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాము**

**తాసిల్దార్ చిన్న అప్పలనాయుడు**



అసైన్డ్ భూములలో మట్టిని విక్రయించిన అక్రమంగా అమ్మకాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటాం. అసైన్డ్ భూములలో మట్టి వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. సదరు వ్యాపారస్తులపై రెవెన్యూ చట్ట ప్రకారం శిక్షిస్తమని తెలిపారు.

# సమాచార హక్కు చట్టానికి తూట్లు ...

## ఇవిగో సాక్ష్యాలు

**దరఖాస్తుదారుడు కి లిఖితపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని ఇచ్చిన యాచారం స్టేషన్ హౌస్ ఆఫీసర్**


**తాము ఐదేళ్లలో ఆసుపత్రులపై కేసులు నమోదు చేయలేదంటూ పేర్కొన్నప్పటికీ, జూన్ 21 2025 లో ఓ ఆసుపత్రి పై కేసు నమోదు చేసిన యాచారం పోలీసులు**

**తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారుల ఫిర్యాదు మేరకు ఎంబీబీఎస్ పూర్తి కాకుండానే వైద్యం నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు**

**ఈ వివరాలన్నీ యాచారం పోలీసులు గోప్యంగా ఉంచడంలో ఆంతర్యం ఏమిటి?**


**ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనర్ ఈ సంఘటనపై దృష్టి సారించాలి**

**ఆర్టిఏ చట్టాన్ని అపహాస్యం చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలి...**



సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ యాచారం పోలీసులు వ్యవహరించిన తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాచారం పోలీసులే ఒక ప్రైవేటు ఆసుపత్రి పై కేసు నమోదు చేసి, తిరిగి తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆసుపత్రులపై ఎటువంటి కేసులు నమోదు చేయలేదని సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారుడికి తప్పుడు సమాచారాన్ని ఇవ్వడం వెనుక ఆంతర్యం లేనిటో అర్థం కావడం లేదని పలువురు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని ఓ సామాజిక కార్యకర్త 7-03-2020 నుంది 22-09-2025 మధ్య కాలం లో యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏమైనా ఆసుపత్రులపై కేసు నమోదు చేశారా? అంటూ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ని ప్రశ్నించాడు. అయితే దానికి స్టేషన్ హౌస్ ఆఫీసర్ తాము ఎటువంటి కేసులను నమోదు చేయలేదని ఆర్టిఏ కింద దరఖాస్తు చేసుకున్న సామాజిక కార్యకర్తకు వెల్లడించాడు. కానీ 21-06-2025 నాడు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నకిలీ ఎంబీబీఎస్ సర్టిఫికెట్ తో శ్రీనివాసా పాలీ క్లినిక్ నిర్వహిస్తున్న గుండ్లపల్లి శ్రీనివాస్ పై కేసు నమోదు చేశారు. అయితే ఈ విషయాన్ని ఆర్టిఏ దరఖాస్తుదారుడుకి ఇచ్చిన సమాచారంలో మాత్రం తెలియజేయకుండా, దాచిపెట్టడం అనేక అనుమానాలకు తావునిస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.






**ఇవిగో సాక్ష్యాలు...!**

యాచారం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఒక సామాజిక కార్యకర్త ఆర్టిఏ కింద దరఖాస్తు చేసుకోగా, తాము 7-03-2020 నుంది 22-09-2025 మధ్య కాలం లో ఆసుపత్రులపై ఎటువంటి కేసులు నమోదు చేయలేరు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాచారాన్ని గమనించవచ్చు. అలాగే తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారుల ఫిర్యాదు మేరకు 21-06-2025 నాడు ఎంబీబీఎస్ పూర్తి చేయకుండా నే శ్రీనివాస పాలీ క్లినిక్ పేరుతో వైద్య సేవలు అందిస్తూ ప్రజలను మోసగిస్తున్నాడన్న అభియోగంపై బిఎన్ఎస్ చట్టం కింద యాచారం పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని పరిశీలించవచ్చు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలో తాము నమోదు చేసిన కేసు వివరాలను వెల్లడించకుండా ఆర్టిఏ చట్టం లక్ష్యాన్ని దెబ్బతీసిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ పై ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ శాఖపరమైన విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు. ఆర్టిఏ కింద అడిగిన వివరాలకు సరైన సమాచారంతో కూడిన వివరాలు అందించాలని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ కొంతమంది అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



# శివన్నగూడ అభివృద్ధి పథం

**సర్పంచ్ రాపోలు చొరవతో మారుతున్న గ్రామం రూపురేఖలు.**

**మునుగోడు నియోజకవర్గంలో ఆదర్శంగా నిలుస్తున్న శివన్నగూడ**

**రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనుల జోరు**





**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా శివన్నగూడ గ్రామం నేడు, అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. స్థానిక సర్పంచ్ నాయకత్వంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు గ్రామ రూపురేఖలను మారుస్తున్నాయి. ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిన పంచాయతీ పాలకవర్గం, ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా ముందుకు సాగుతోంది. ?సిసి రోడ్ల నిర్మాణం ?గతంలో ఎన్నడూ లేని విధంగా, గ్రామంలోని పలు వీధుల్లో రోడ్ల నిర్మాణం చేపట్టారు. వర్షాకాలంలో బురదమయంగా మారే వీధులు, చాలా చోట్ల ఇప్పుడిప్పుడే సిమెంట్ రోడ్లతో కళకళలాడుతున్నాయి. స్థానికంగా లభించే వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, నాణ్యతా ప్రమాణాలతో ఈ పనులను పూర్తి చేయడం విశేషం. దీనివల్ల గ్రామ అభివృద్ధి మెరుగుపడటమే కాకుండా, పారిశుద్ధ్యం కూడా మెరుగైందని స్థానికులు తెలుపుతున్నారు. గ్రామ శివారులోని చెరువు వెనుక ముత్యాలమ్మ గుడి నిర్మాణాన్ని, సర్పంచ్ రాపోలు యాదగిరి తన సొంత నిధులతో, గ్రామస్తుల సపోర్ట్ తో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు. గ్రామ దేవతపై ఉన్న భక్తితో పాటు, సామాజిక బాధ్యతగా ఆలయ అభివృద్ధికి పూనుకోవడంపై, ఆధ్యాత్మిక వాదులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇది గ్రామానికి ఒక కొత్త శోభను తీసుకువస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. తాను పుట్టిన ?గ్రామంలో ఎవరైనా మరణించినా, ఆపదలో ఉన్నా సర్పంచ్ తక్షణమే స్పందిస్తున్నారు. మృతుల కుటుంబాలకు 10వేల ఆర్థిక సాయం అందజేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో, పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడం గమనార్హం. ?రాజకీయ విమర్శలు సహజమైనప్పటికీ, సర్పంచ్ మాత్రం అందరినీ కలుపుకుని పోయే ధోరణిని అవలంబిస్తున్నారు. "గ్రామ అభివృద్ధిలో రాజకీయాలు ఉండకూడదనే ఉద్దేశంతో, ఇతర పార్టీల నేతలతో సమన్వయం చేసుకుంటూ, గ్రామ ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్నారు. గ్రామంలో అత్యవసర వైద్య సదుపాయాల కోసం, త్వరలోనే ఒక హాస్పిటల్ ఏర్పాటు చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిపై ఎమ్మెల్యేతో చర్చలు జరిపి, నిధుల మంజూరుకు కృషి చేస్తున్నారు. నిధుల వినియోగంపై పూర్తి పారదర్శకతతో వ్యవహరిస్తూ, గ్రామ ప్రజల నమ్మకాన్ని చూరగొనేలా సర్పంచ్ పాలన సాగిస్తున్నారు. గ్రామ అభివృద్ధికి నిధులను నమ్ముకోకుండా, ముందడుగు వేస్తున్న సర్పంచ్ రాపోలును పలు రాజకీయ నాయకులు సైతం కొనియాడుతున్నారు. గ్రామ అభివృద్ధిలో ఊరిపై ఆయనకు ఉన్న ప్రేమ స్పష్టంగా కనపడుతుంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకై, ఆయన నిరంతరం చేస్తున్న కృషి నాయకత్వానికి ఊపిరి పోస్తుంది. సేవే లక్ష్యంగా ఆయన చేస్తున్న కార్యక్రమాలు అందరికి ఆదర్శమే.



# మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత

**ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వెంటనే ప్రారంభించాలి.. మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్**



**చౌటుప్పల్, మే05, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను తాత్కాలికంగా శుభ్రం చేసి చిరు వ్యాపారుల కేటాయించాలని కోరుతూ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ కొయ్యడ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. తంగడపల్లి రోడ్డు సమీపంలోని ఫారెస్ట్ గేటు ముందు నుంచి వెనక భాగం మీదిగా రోడ్డు సౌకర్యం కల్పించాలని, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్ సమీపంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనానికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి త్వరితగతిన చిరు వ్యాపారులకు అప్పగించాలని వినతి పత్రంలో కోరారు . తంగడపల్లి రోడ్డు సమీపంలోని ఫారెస్ట్ గేటు ముందు నుంచి వెనక భాగం గ్రంథాలయం మున్సిపల్ కార్యాలయం వరకు తాత్కాలికంగా రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. దీంతో మార్కెట్లోని కూరగాయల కోసం, ఇతర పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు సులువుగా ఉంటుందన్నారు. దీనికీతోడు ప్రస్తుతం రహదారి విస్తరణ పనుల కారణంగా అనేక మంది చిరు వ్యాపారులు రోడ్లపై వ్యాపారం చేయలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుమ్ము, కాలుష్యం కారణంగా ఆరోగ్య సమస్యలు కూడా ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో భవనంలో పేరుకపోయినా చెత్తచెదారాన్ని శుభ్రం చేసి చిరు వ్యాపారులకు కేటాయించాలన్నారు . అంతేకాకుండా ఫారెస్ట్ గేటు నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తే వాహనదారులకు ట్రాఫిక్ తిప్పలు తప్పుతాయన్నారు. దీంతో హైవే పై కూడా రద్దీ తగ్గుతుందన్నారు. తక్షణమే ఈ ప్రక్రియ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు అందజేసిన వినతిపత్రం ద్వారా కోరారు.

**డి.ఎస్.పి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

**చౌటుప్పల్, మే 5,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ డి.ఎస్.పి పటోళ్ల మధుసూదన్ రెడ్డికి మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,చెన్నగోని అంజయ్య గౌడ్, ఉప్పు భద్రయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎండి గౌస్ ఖాన్, వీరమల్ల సత్తయ్య, కంచర కుంట్ల రాంరెడ్డి, తూర్పునూరి లింగస్వామి, శివ లు పాల్గొన్నారు.



# జన గణనకు ప్రజలంతా సహకరించాలి

### ముగిసిన జనగణన శిక్షణ తరగతులు...

### ప్రజలు స్వీయ గణనను పూర్తిచేసుకుని సహకరించాలి...

### యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి జిల్లా, మే 05, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లాలో జనగణన కార్యక్రమానికి సంబంధించి నాలుగు దఫాలుగా నిర్వహించిన శిక్షణ తరగతులు నేటితో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 1,461 మంది ఎన్యుమరేటర్లకు, 258 మంది సూపర్వైజర్లుకి సమగ్ర శిక్షణ అందించబడినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు . శిక్షణ పొందిన సిబ్బంది అందరూ మే 11, 2026 నుండి ప్రారంభమయ్యే గృహ గణన హౌస్ లిస్టింగ్ అండ్ హోసింగ్ సెంసుస్ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. హౌస్ లిస్టింగ్/గృహ గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, ప్రజలు తమకు అనుకూలంగా ఉంటే మే 10, 2026 లోపు స్వీయ గణన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ విధంగా ముందుగానే స్వీయ గణన పూర్తి చేసుకుంటే, ఎన్యుమరేటర్లు గృహాలకు వచ్చినప్పుడు ప్రక్రియ వేగవంతంగా, సులభంగా పూర్తవుతుందని తెలిపారు. జనగణన వంటి ముఖ్యమైన జాతీయ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా ప్రజలందరూ సహకరించాలని జిల్లా పరిపాలన తరఫున జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి విజ్ఞప్తి చేశారు.




## ఘనంగా సబితా ఇంద్రరెడ్డి జన్మదిన వేడుకలు

### నాయకుల ఆధ్వర్యంలో పలుసేవ కార్యక్రమాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ క్యాంపు కార్యాలయం నందు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఆయురారోగ్యాలతో ఉత్సాహంతో సబితా ఇంద్రారెడ్డి ఎప్పుడూ ఇలానే ఉండాలని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం అమ్మవారికి 1001 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. అనంతరం బి.ఆర్.యస్ నాయకులు షేర్ రమణ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి ఈ రక్తదాన శిబిరంలో సుమారు 70మంది రక్తదానం చేయడం, కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేయడంతో పాటు విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ అనంతరం అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని మాజీ ప్రజా ప్రతినిధులు ఆర్కల భూపాల్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సిద్ధాల పద్మ అంజయ్య, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, ధనలక్ష్మి రాజ్ కుమార్, రేఖ లక్ష్మణ్, కో - ఆప్షన్ సభ్యులు స్నేహలత, నాయకులు సిరూర్ బాల్ రాజ్, సిద్ధాల భరత్, మేకల యాదగిరి, శ్రీనివాస్ గుప్తా, గోపి యాదవ్, సహదేవ్, దయానంద్ ముదిరాజ్, అర్జున్, మహేందర్, సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ, సాయి, గ్రంథాలయం మాజీ డైరెక్టర్ పంతంగి మాధవి, మహిళా విభాగం అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాల్ రాజ్, లత శేఖర్ గౌడ్, సబితమ్మ అభిమానులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, రైతు వారోత్సవాలలో అవగాహన సదస్సు

### వ్యవసాయ శాఖ జిల్లా ప్రత్యేక అధికారి శివానంద్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలయపాలెంలోని ఉద్యాన పంటల సాగు మరియు ఆయిలపామ్ సాగు విస్తీర్ణం ప్రముఖ్యతలో భాగంగా మంగళవారం కూరగాయల సాగు, సూక్ష్మ సేద్యంతో ఉద్యాన పంటల సాగు మొదలగు విషయాల పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ జిల్లా ప్రత్యేక అధికారి శివానంద్, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్, పాలేరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్ గోద్రెజ్ వైస్ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు మరియు శాస్త్రవేత జామున రాణి ఉద్యాన అధికారి పి. అపర్ణ మండల వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి డ్రిప్ కంపెనీ మరియు ఆయిలపామ్ కంపెనీ ఉద్యోగులు, వివిధ గ్రామాల ఏఈవోలు మరియు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంతటి గ్రామంలో లింగమయ్య స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

### గ్రామ సర్పంచ్ ప్రభాకర్ ఉప సర్పంచ్ మొగులయ్య

### శంకర్పల్లి యువ శౌర్య సేన సభ్యుడు దత్తు






**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** మంతటి గ్రామంలో ప్రసిద్ధ లింగమయ్య స్వామి జాతర ఉత్సవాలు భక్తుల సందడి మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు స్వీహించారు. ఆలయం పరిసరాలు భక్తజన సందోహంతో కిటకిటలాడాయి. ఈ జాతర ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని, గ్రామంలో ఐక్యత, అభివృద్ధి మరింత పెరగాలని ఆకాంక్షించారు. జాతరలు మన సంప్రదాయాలను నిలబెట్టే ముఖ్యమైన ఆధ్యాత్మిక వేడుకలని ఆయన పేర్కొన్నారు. జాతర సందర్భంగా శంకర్ పల్లి లోని యువ శౌర్య సేన సభ్యుడు దత్తు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జాతరకు విచ్చేసిన భక్తులకు ఉచితంగా వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సేవకు గ్రామస్థులు, భక్తులు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగులయ్యతో పాటు నరసింహారెడ్డి, మైపాల్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, అనంతరెడ్డి, బోయిని బసప్ప, మోహన్ రెడ్డి తదితరులు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా సాగింది. జాతర సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడగా, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ కోరికలు తీర్చాలని ప్రార్థించారు. మొత్తం మీద ఈ జాతర ఉత్సవాలు విజయవంతంగా, శాంతియుత వాతావరణంలో ముగిశాయి

## కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

### కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్

### తుల్జాభవనీ మాతను దర్శించుకున్న మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ శాసన సభాపక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం తుల్జాపూర్‌లోని తుల్జా భవాని మాతను కుటుంబ సభ్యులతో కలిసి దరిచుకున్నారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం, ప్రజలు సుభిక్షంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని అమ్మవారిని ప్రార్థించారు. అదే విధంగా రాబోవు రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని, కేసిఆర్ క్యాబినెట్‌లో సబితాఇంద్రారెడ్డి ఉపముఖ్యమంత్రిగా కీలక పదవులు అధిరోహించాలని, తెలంగాణ రాణిరుద్రమదేవి రూపంలో అరాచక రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని చీల్చిచెండాడే విధంగా మరింత శక్తిసామర్థ్యాలతో ఈ అసమర్థ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని అన్నారు.

## ప్రజా పాలనలో రాజకీయ వివక్ష తగదు మేజర్ గ్రామాన్ని విస్మరించి చిన్న గ్రామాలలో ప్రజా దర్బార్ వెనుక ఆంతర్యమేమిటి


### నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి విమర్శ

**రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేస్తున్న 'ప్రజా పాలన - ప్రజా దర్బార్' కార్యక్రమం క్షేత్రస్థాయిలో రాజకీయ వివక్షకు వేదికగా మారుతోందని నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ఆరోపించారు. మంగళవారం సోషల్ మీడియా వేదికగా సర్పంచ్ విడుదల చేసిన పోస్టింగ్ మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సుమారు పదివేల జనాభా ఉండి, మండలంలోని అన్ని గ్రామాలకు వ్యాపారాలు రవాణా పరంగా, భౌగోళికంగా కేంద్ర బిందువుగా ఉన్న నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా దర్బార్ నిర్వహించకపోవడం శోచనీయమని విమర్శించారు. అత్యధిక జనాభా ఉన్న గ్రామాన్ని విస్మరించి, కేవలం చిన్న గ్రామమైన గువ్వలగూడెంలో ప్రజా దర్బార్ నిర్వహణ కేవలం రాజకీయ స్వప్రయోజనాల కోసమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పార్టీ నాయకుల స్వార్థపూరిత రాజకీయాలతో అనేక గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు ఉన్న గ్రామాల్లో ప్రజా దర్బార్‌లు నిర్వహించకుండా ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆమె ఆరోపించారు. ప్రజల సమస్యల కంటే రాజకీయ ఆధిపత్యానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. మండల హెడ్ క్వార్టర్ అయిన నేలకొండపల్లిలో కార్యక్రమం నిర్వహిస్తే అన్ని వర్గాల ప్రజలకు, వృద్ధులకు, వికలాంగులకు అందుబాటులో ఉంటుందన్నారు మండల కేంద్రానికి సుదూరంగా ఉన్న గ్రామాలలో ప్రజా దర్బార్ నిర్వహించడం వల్ల సామాన్యులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి ప్రజా పాలనా ప్రజా దర్బార్ నిర్వహణలో, సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం తక్షణమే నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను (ప్రజా దర్బార్) ఏర్పాటు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని ఆమె డిమాండ్ చేశారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# మునుగోడులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలోని ఏం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ మునుగోడు ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎంజేఎఫ్ లయన్ నారబోయిన రవి అధ్యక్షతన బీద విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చండూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి. రాములు, మునుగోడు తహశీల్దార్ నేలపట్ల నరేష్, మునుగోడు ఎస్సై ఇరిగి రవి, కనగల్ ఎస్సై రాజీవ్ రెడ్డి, చండూరు ఎస్సై శివకుమార్, మునుగోడు సర్పంచ్ పాలకూరి రామాదేవి హాజరై విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు విద్యలో మరింత ముందుకు సాగేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. లయన్స్ క్లబ్ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుంటుందని కొనియాడారు. క్లబ్ కార్యదర్శి పాలకూరి నర్సింహ గౌడ్, మిర్యాల వెంకటేశ్వర్లు, మిర్యాల వెంకన్న, మిర్యాల శ్రీనివాస్, నారబోయిన సుధాకర్, రావిరాల కుమారస్వామి, ఎస్.ఆర్. వెంకటేశ్వర్లు, సీహెచ్. బిక్షమాచారి, సాంబరాజు శ్రీనివాసరావు, కంభంపాటి అరుణ్, పాల్వాయి చెన్నారెడ్డి, బెల్లి సందీప్, బొడ్డు హరిప్రసాద్, సంగిశెట్టి పరమేష్, బండారు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల విషయములో ఎవరైనా అండగా ఉండి సమస్య పరిష్కరించేలా ఉండాలి

### ఎమ్మెల్యే రాజన్న రైతుల సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత

### డిసిసిబి మాజీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

### మునుగోడు మండలములో ఐకేపీ కేంద్రాలు పరిశీలన



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** దాన్యం కోనుగోళ్లపై ఎప్పటికప్పుడు ఉన్నతాదికారులతో మాట్లాడుతూ ఎన్నడూ లేని విదంగా మిర్యాలగూడ కు చెందిన 30 మిల్లుల్లో దాన్యం కొనుగోలు చేసుకునే విదంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేటాయింపులు చేశారని మాజీ డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గుర్తుకు తెచ్చారు.ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు దాన్యం కొనుగోలు కేంద్రాలను సంబందింత అదికారులతో కలిసి మంగళవారం సందర్శించి పరిశీలించారు..మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా గతానికంటే ఎక్కువ దాన్యం దిగుబడులు వచ్చిన నేపథ్యంలో దాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తిచేయాలని ఎప్పటికప్పుడు జిల్లా అదికారులతో మాట్లాడుతూ ఇక్కడి దాన్యాన్ని తరలించడానికి ఎన్నడూ లేని విదంగా మిర్యాలగూడ డివిజన్ లోని 30 మిల్లులను కేటాయించే విదంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించిందని అన్నారు.మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను అదికారులతో కలిసి కుంభం శ్రీనివాస్ రెడ్డి సందర్శించి పరిశీలించారు...గత సంవత్సరం మునుగోడు మండలంలో 11 దాన్యం కొనుగోలు ఏర్పాటు చేయగా ఈసారి 18 దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని..ఈసారి దాన్యం దిగుబడులు ఎక్కువగా రావడంతో ఇక్కడున్న మిల్లుల కెపాసిటీ సరిపోకపోవడంతో రాజ్ గోపాల్ రెడ్డి చొరవ తీసుకుని మిర్యాలగూడెం మిల్లులకు దాన్యం తరలించేలా చొరవ తీసుకున్నారని తెలిపారు...రైతుల సంక్షేమానికి మొదటి ప్రాదాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు ఉన్నతాదికారులతో మాట్లాడుతూ సమన్వయం చేస్తున్నారన్నారు. రైతులకు అండగా ఉండాల్సిన ఈ సమయంలో ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలు చేస్తున్నాయని రైతుల విషయంలో ఎవరైనా అండగా ఉండి సమస్యను పరిష్కరించేలా సూచనలు ఇవ్వాలని హితవు పలికారు.వీలైనంత తొందరగా దాన్యం కొనుగోళ్లను పూర్తిచేయడానికి గౌరవ ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కంకణబద్దులై ఉన్నారని దాంట్లో భాగంగానే వారి ఆదేశాల మేరకు ఈరోజు మునుగోడు మండలంలోని పలు దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మిలుల్లో ఉన్న సమస్యలను యాజమాన్యలతో చర్చించి అనంతరం దాన్యం కొనుగోళ్ల సరళిని అదికారులను అడిగి తెలుసుకున్నామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలను వెంటనే పూర్తి చేయాలని కోరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మునుగోడు తహశీల్దార్ నేలపట్ల నరేష్.సర్పంచులు పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,అద్దంకి రామలింగయ్య, మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు ఐకేపీ కేంద్రాల సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్‌లో యువకుడు మృతి.....



**రాయదుర్గం క్రైమ్ మిర్రర్ :** రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఎలక్ట్రిషియన్ దుర్మరణం చెందాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన షాహజాద్ ఖాన్ (28) గచ్చిబౌలి డైమండ్ హిల్స్‌లో నివసిస్తూ హైప్లై కంపెనీలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో మై హోమ్ ట్విట్జా భవనం సమీపంలో లక్స్ హాస్పిటల్స్ వైపు నుంచి స్కైవ్యూ భవనం వైపు రోడ్డు దాటుతుండగా, ఐకియా వైపు నుంచి బయోడైవర్సిటీ జంక్షన్ దిశగా అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో షాహజాద్‌కు తలకు, ముఖానికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సహచరుడు సజ్జాద్ అక్కడికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పరారీలో ఉన్న వాహనం, డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కుటుంబానికి భారం కావద్దని డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య



**జైపూర్ మే 5 (క్రైమ్ మిర్రర్) :** తమ ఆర్థిక పరిస్థితి చదువుకు అడ్డంకిగా మారిందని,తన వల్ల తండ్రికి ఖర్చులు భారమవుతున్నాయని మనస్తాపం చెందిన ఓ డిగ్రీ విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన జైపూర్ మండలంలోని రసూల్ పల్లిలో చోటుచేసుకుంది.స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రసూల్ పల్లి గ్రామానికి చెందిన బోద్దుల శంకర్ కుమార్తె గంగోత్రి (18) కరీంనగర్‌లో హాస్టల్‌లో ఉంటూ డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతోంది. ఇటీవల రెండో సెమిస్టర్ పరీక్షలు ముగించుకుని వారం క్రితమే ఇంటికి వచ్చింది.ఆమె తల్లిదండ్రులు చీపుర్లు,బూజు కర్రలు అమ్ముకుంటూ అతి కష్టం మీద కుటుంబాన్ని పోషిస్తున్నారు.తండ్రి సంపాదన తక్కువగా ఉండటం, తన కాలేజీ,హాస్టల్ ఫీజులు కట్టడానికి ఆయన ఎంతో ఇబ్బంది పడుతుండటాన్ని గంగోత్రి గమనించింది.తాను చదువుకోవడం వల్ల తండ్రిపై ఆర్థిక భారం పెరుగుతోందని గత కొన్ని రోజులుగా ఆమె తీవ్ర మనస్తాపానికి గురైంది. మంగళవారం ఉదయం తండ్రి వ్యాపార పనిమీద బయటకు వెళ్లిన సమయంలో,ఇంట్లో ఎవరూ లేనిది చూసి దూలానికి చీరతో ఉరివేసుకుని ప్రాణాలు విడిచింది.మృతురాలి తండ్రి శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ హబీబ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.చేతికి అందిన కూతురు ఇలా విగతజీవిగా మారడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మందమర్రి పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో 108 చాలీసా పారాయణం



**మందమర్రి టౌన్ మే 05 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పాల చెట్టుప్రాంతంలోని పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం108 చాలీసా పారాయణం మాల ధారణ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని ఆలయ అర్చకులు కృష్ణ కాంత్ ఆచార్యులు పేర్కొన్నారు. దీనికి ముఖ్య అతిథులుగా ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ సీఐ రమేష్ హాజరై చాలిసా పారాయణ మండపాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ మత్‌కార్యమ్ సాధయ ప్రభో అనే మంత్రాన్ని 108 సార్లు పఠిస్తే... ఈతిబాధలు, గ్రహదోషాలు తొలగిపోతాయి అన్నారు.అసాధ్యాన్ని సుసాధ్యం చేసే హనుమంతుడా దయా హృదయుడైనటువంటి హనుమాన్‌ను నిత్యం స్మరించడం ద్వారా అనుకున్న కార్యాలు దిగ్విజయంగా గుట్ట అవుతాయని తెలిపారు. అలాగే 108 సార్లు హనుమాన్ చాలీసా స్తోత్రిస్తే అనుకున్న కార్యాలు సిద్ధిస్తాయి. ఏకాసనం మీద ఉండి 108 సార్లు హనుమాన్ చాలిసా స్తోత్రిస్తే కార్యసిద్ధి చేకూరుతుందని చెప్పారు.హనుమాన్ చాలీసాను పఠించడం ద్వారా ఎంతో మేలు చేకూరుతుంది. 11సార్లు చొప్పున 40 రోజుల పాటు పఠించి పూర్తి చేసి స్వామివారికి విశేషార్చన చేయాలి. అలాగే హనుమాన్ దండకం చదవడం ద్వారా ఈతిబాధలు తొలగిపోతాయి.ఏదైనా ఓ కార్యాన్ని సంకల్పించుకున్నప్పుడు హనుమాన్ చాలీసాను 11సార్లు పఠించి.40 రోజుల పాటు చదివి చివరి రోజున విశేషార్చన చేయాలనారు.మంగళవారం పూట ఒకే రోజున హనుమాన్ చాలీసాను 108 సార్లు పఠించినా సంకల్పించుకునే కార్యాలు దిగ్విజయమవుతాయనీ తెలియజేశారు.

## రైతులను మోసం చేసినందుకా రైతు వారోత్సవాల..?


### రైతు డిక్లరేషన్ అమలు చేశాకే వారోత్సవాలు జరపాలి...బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపెల్లి:తెలంగాణలో 2023లో జరిగిన ఎన్నికలకు ముందు వరంగల్ లో రైతు డిక్లేషన్ పేరిట ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతు డిక్లరేషన్ పేరిట రైతులను మోసం చేసినందుకా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పేరిట వారోత్సవాలు నిర్వహిస్తుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. 2023లో తెలంగాణ రాష్ట్రంలో అధికారులకు రావడానికి రైతు ఓటర్లను ఆకర్షించడానికి కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని ఎకరానికి రైతు భరోసా 15,000 కౌలు రైతులకు 15,000 వ్యవసాయ కూలీలకు 12,000 వరికి క్వింటాలుకు 500 బోనస్ అంటూ బోగస్ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. 2023 డిసెంబర్ 9 కంటే ముందు రైతులు బ్యాంకులో తీసుకున్న పంట రుణాలు తక్కువ మొత్తంగా ఉంటే వెంటనే చెల్లించి రెండు లక్షల వరకు రుణాలు తెచ్చుకోవాలని అట్టి రెండు లక్షల మొత్తాన్ని డిసెంబర్ 9 తారీఖున సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని ఇంతవరకు చేయనందుకా రైతు వారోత్సవాలు జరుపుతున్నారని ఎద్దేవా చేశారు. గత సంవత్సరం ఖరీఫ్ రబి సీజన్లలో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయలేదని రైతులు పండించిన పంటలు సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దయి రంగు మారి మొలకెత్తితే ఏ ఒక్క మంత్రి పట్టించుకోలేదని అన్నారు.ప్రమాదవశాత్తు మరణించిన రైతులకు ప్రభుత్వం ఇచ్చే రైతు బీమా ఇవ్వనందుకా రైతు వారోత్సవాలు అంటూ నిలదీశారు. రైతులు అధిక దిగుబడి సాధించడం కోసం భూసార పరీక్షలు చేసి ఏ ఏ ఎరువులు ఎంత మోతాదులో వాడాలో రైతులకు తెలియజేయడం కోసం కేంద్రము కోట్లాది రూపాయలు వెచ్చించి భూసార పరీక్షలు చేయాలని కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తే తెలంగాణలోని ఏ ఒక్క రైతు భూమికి ఇంతవరకు భూసార పరీక్షలు చేయలేదని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చే రాయితీలు ఇవ్వకుండా రైతుబంధు పేరిట సంవత్సరానికి ఎకరానికి 10,000 చొప్పున ఇస్తే అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కసారి కూడా పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు జమ చేయలేదని అన్నారు. అతివృష్టి,అనావృష్టి, అగ్ని ప్రమాదాలకు నష్టపోయిన రైతులకు నైసా నయా పైసా ఇవ్వలేదని అన్నారు. ఇన్ని రకాలుగా రైతులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆలోచించి వ్యవసాయ సహకార సంఘాలకు నిర్వీర్యం చేయడానికి నామినేటెడ్ పద్ధతిలో సహకార సంఘాలకు పాలకవర్గాలను నియమించాలని మంత్రి మండలి తీసుకున్న నిర్ణయం సరికాదన్నారు.మాది రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతే రాజు అంటూ వెన్నులు ఇరుగ దన్నుతున్న రాక్షస కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పేరిట వారోత్సవాలు జరపడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.ఈసమావేశంలో మండల అధ్యక్షుడు చెవులమద్ది శేఖర్, యువమోర్చా జిల్లా నాయకులు లక్కాకుల వెంకటేష్,మండల ప్రధాన కార్యదర్శి దూస ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

## ఆర్.టి.ఐ కి అర్ధసత్యాలేనా..? అలంఖాన్ గూడ లో నిధులపై సందేహాలు...

- గ్రామ నిధులపై సందేహాలు ఆర్.టి.ఐ తో బయటపడుతున్న వివరాలు...
- పంచాయతీ ఖర్చులపై క్లారిటీ లేదు సమాచారం కోసం పోరాటం...
- సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం ఆర్.టి.ఐ పై వివాదం...
- ద్వితీయ అప్పీల్‌కు సిద్ధమైన దమ్మన్నగారి శివకుమార్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం అలంఖాన్ గూడ గ్రామంలో గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై స్పష్టత లేకపోవడంతో స్థానికుడు దమ్మన్నగారి శివకుమార్ రెడ్డి సమాచార హక్కు చట్టం 2005 కింద దరఖాస్తు చేసుకున్నారు. 2023 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు, వాటి వినియోగం, గ్రామకంఠం భూముల వివరాలు, పర్మిషన్ లేకుండా జరిగిన నిర్మాణాలపై చర్యల వివరాలు కోరుతూ 06-02-2026 న అప్లికేషన్ సమర్పించారు. అయితే సంబంధిత అధికారుల నుంచి వచ్చిన సమాధానం పూర్తి వివరాలతో లేకపోవడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అడిగిన అంశాలకు సంబంధించి స్పష్టమైన సమాచారం ఇవ్వకుండా అసంపూర్ణంగా సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. దీనిపై ఫస్ట్ అప్పీల్ కూడా చేసినప్పటికీ సరైన సమాచారం అందకపోవడంతో ఇప్పుడు ద్వితీయ అప్పీల్‌కు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై పూర్తి పారదర్శకత అవసరమని సరైన సమాచారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.


క్రైమ్ మిర్రర్
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆతక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# మధ్యాహ్న భోజన నిర్వాహకులకు "ఆహార రక్షణ" శిక్షణ





**ఆహార తయారీలో వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి...**

**వంట గదుల పరిశుభ్రతను పాటించాలి....**

**ట్రైనింగ్ సర్టిఫికెట్లు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేత...**

**భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ టి శ్రీవాణి రవికుమార్**

**జిల్లా విద్యాధికారి సత్యనారాయణ**

**యాదాద్రి జిల్లా, మే 5,క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి జిల్లా,భువనగిరి పట్టణంలోని వీధి వ్యాపారులు, పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులకు,వినియోగదారులకు, ముఖ్యంగా విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ప్రధాన లక్ష్యంగా 'సర్వ్ సేఫ్ ఫుడ్' శిక్షణ కార్యక్రమంను మంగళవారం భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. నాస్వి, నెస్లే ఇండియా, ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ టి. శ్రీవాణి రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంజుల జ్యోతి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ... ఆహార తయారీలో వ్యక్తిగత పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, శాస్త్రీయమైన నాణ్యతా ప్రమాణాలు పాటించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని పిలుపునిచ్చారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఆహార భద్రతా నియమిత అధికారి పి. స్వాతి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆనంద్ ఎన్. రావు,జిల్లా ఆహార భద్రతాధికారి ఇన్‌చార్జ్ ఎన్. శివ శంకర్ రెడ్డి పాల్గొని ఆహార భద్రత చట్టాలు, నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట గదుల పరిశుభ్రత మరియు సురక్షితమైన పంపిణీ పద్ధతులపై వారు వ్యాపారులకు దిశానిర్దేశం చేశారు. మొత్తం మూడు రోజుల పాటు సాగే ఈ బృహత్తర శిక్షణ కార్యక్రమంలో ప్రతిరోజూ 100 మంది చొప్పున మొత్తం 300 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు వెల్లడించారు. మొదటి రోజు జరిగిన సెషన్‌లో 100 మంది వీధి వ్యాపారులు, ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షకులుగా రాజ్‌కుమార్ పాల్గొని, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార భద్రత అంశాలపై లోతైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆహారాన్ని వండేటప్పుడు, వడ్డించేటప్పుడు పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. శుభ్రత, చేతులు కడుక్కోవడం, తలపాగా, ఆప్రాన్ల వాడకం వంటి అంశాలను ప్రాధాన్యతను వివరించారు. శిక్షణలో భాగంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత పరిశుభ్రతను ప్రోత్సహించేందుకు పర్సనల్ హైజీన్ కిట్లను పంపిణీ చేశారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు అతిథుల చేతుల మీదుగా ట్రైనింగ్ సర్టిఫికేట్లు, పార్టిసిపేషన్ సర్టిఫికేట్లను అందజేశారు. శిబిరానికి హాజరైన వారందరికీ మూడు రోజుల పాటు భోజన వసతి కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ టి. శ్రీవాణి రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంజుల, జిల్లా ఆహార భద్రతా నియమిత అధికారి పి. స్వాతి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆనంద్ ఎన్. రావు, జిల్లా ఆహార భద్రతాధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె. చంద్రప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ, నెస్లే ఇండియా సీనియర్ మేనేజర్ వసీం అహ్మద్, నాస్వి ప్రతినిధి రౌషన్ కుమార్, శిక్షకులు రాజ్‌కుమార్ మరియు సుమారు 100 మంది వీధి వ్యాపారులు, మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా

**ప్రజల మనిషిగా సేవలందిస్తున్న నాయకుడని కొనియాడిన కళ్లెం లక్ష్మారెడ్డి**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కళ్లెం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్లెం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడని పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తీసుకుని సేవలందిస్తున్నారని అన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని, అందుకే ప్రజల మనిషిగా ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఈ వేడుకలు ఉత్సాహ భరితంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో బాస శ్రీనివాస్ నేత, అనిల్ ,సుధాకర్ రెడ్డి, సంతోష్, సురేష్, నిసార్, శ్రీకాంత్, శ్రీను గౌడ్, బోనకుర్తి రాము నేత తదితరులు పాల్గొన్నారు......

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. బీజేఎంసీ మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, పాపయ్యయాదవ్, సీనియర్ నాయకులు నదీమడ్, ప్రతినిధి బృందం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్‌కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన రక్తదాన శిభిరంలో పలువురు నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిభిరంలో మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ కుమారుడు జగదీష్‌యాదవ్, ప్రవీణ్‌గౌడ్ తదితరులున్నారు. అనంతరం హైదర్షాకోట్ లోని కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్‌లో బీజేఎంసీ మాజీ మేయర్ మహేందర్‌గౌడ్ నాయకత్వంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానంలో భాగంగా పేదలకు, నిరుపేదలకు, ఇతర స్థానిక ప్రజలకు అల్పాహారంం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందజేశఋూరు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమానికి మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు

**కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్‌లు**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి కృషి చేస్తారని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్‌లు అన్నారు. సబితాఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకోని నిలోఫర్ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అదే విధంగా డివిజన్‌లోని పలు కాలనీలలో కేక్‌కట్ చేసి, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ సబితా ఇంద్ర రెడ్డి ప్రజాసేవ అనునిత్యం కొనసాగుతుందన్నారు. ఆమె ఎల్లప్పుడూ ప్రజల మనిషిగా ఉంటూ, పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా 2023 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పార్టీ నాయకులను బడుగు బలహీన వర్గాల నాయకులను పార్టీ కార్యకర్తలను పార్టీ



సానుభూతిపరులను అక్రమ కేసులతో ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్నారు. ఇదే సమయంలో మాకు వెన్నంటే ఉండి పార్టీకి పార్టీ కార్యకర్తలకు వెన్ను దున్నుగా ఉంటూ జన్మదినం జరుపుకుంటున్న సబితాఇంద్రారెడ్డి ఆయురారోగ్యాలతోనే తెలంగాణ ప్రజల మధ్య మరెన్నో జన్మదిన వేడుకలు మా అందరి మధ్యలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి.రమేష్ ముదిరాజ్, నోముల రాము యాదవ్, రాజేష్ యాదవ్, కొంపల్లి జగదీష్ నేత , బాల్ రాజ్ యాదవ్ , రామక్రిష్ణ , చిన్నం ప్రవీణ్ కుమార్ , నరేష్ , శేఖర్ , నరేష్ , బొడ్డు సాయి కుమార్ , ఏర్వ సరిత మహేష్ నేత , మల్లేష్ , గోపాల్ నాయక్ , అనిల్ , ప్రదీప్ , నాని , అశోక్ కుమార్ , రిషి , సాయి , గిర్నీ రాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మందమర్రిలో ఘనంగా 61వ క్రీడా వార్షికోత్సవం

**ఉద్యోగుల ఆరోగ్యం--సంస్థ అభివృద్ధికి క్రీడలే ఆధారం: జీఎం ఎన్. రాధాకృష్ణ**



**మందమర్రి, మే 5:** వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 61వ క్రీడా వార్షికోత్సవాన్ని మంగళవారం సాయంత్రం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ సిఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం ఉద్యోగుల కోసం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు, కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతిభ కనబరిచి సంస్థకు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు.సీనియర్ క్రీడాకారులు యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించిన ఆయన, క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించడమే కాక శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి మరింతగా దోహదం చేయగలడని అభిప్రాయపడ్డారు.అనంతరం మందమర్రి ఏరియా, కోల్ ఇండియా స్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు, కళాకారులను సన్మానించి బహుమతులు అందజేశారు. అలాగే విభాగ స్థాయి క్రీడల్లో విజేతలైన క్రీడాకారులను కూడా పురస్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏ ప్రతినిధి రమేష్, డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్, సీనియర్ పీఓ ఎం. కార్తీక్, డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ గౌరవ కార్యదర్శి, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీను తదితరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధ్యం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచన**

**చెన్నూర్, మే 5 (క్రైమ్ మిర్రర్) :** వ్యవసాయంలో శాస్త్రీయ విధానాలు అవలంబిస్తే





అధిక దిగుబడులు సాధించి రైతులు ఆర్థికంగా బలపడవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం చెన్నూర్ మండల కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రైతు వారోత్సవం సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంపై అధికారులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా పంట మార్పిడి విధానాన్ని పాటించాలని సూచించారు. కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఒకే పంట సాగు వల్ల భూసారం తగ్గుతుందని హెచ్చరించారు.ప్రస్తుతం మార్కెట్లో రా రైస్‌కు డిమాండ్ ఉందని, సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తోందని గుర్తుచేశారు. దీంతో రైతులు సన్న రకం వడ్ల సాగును పెంచాలని సూచించారు. తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే పంటలను ఎంచుకోవాలని, ఆయిల్ పామ్ సాగు ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు.రైతు వేదికల ద్వారా పంటల ఎంపిక, సాగు విధానాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. అవసరమైనంత మాత్రమే యూరియా, డీఏపీ వినియోగించాలని, సందేహాలుంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు విత్తన కిట్లు పంపిణీ చేశారు.సమావేశానికి ముందు చెన్నూర్‌లో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అదనపు గదులు, భోజనశాల పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, వసతి గృహాన్ని సందర్శించి సూచనలు ఇచ్చారు. సోమనపల్లిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను కూడా పరిశీలించి పురోగతి పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రధాని నరేంద్రమోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారు

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి





**గండిపేట(క్రైం మిర్రర్):** అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 10వ తేదీన ప్రధాని నరేంద్రమోడీ హాజరైయ్యే బీజేపీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ప్రగతి కాలనలో బహిరంగ సభ జనాగ్రహ సభ సన్నాహక సభకు సంబంధించిన బీజేపీ వాల్ రైటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు గోదా పాండుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని వాల్ రైటింగ్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 10న తలపెట్టనున్న ప్రధాని నరేంద్రమోడీ భారీ బహిరంగ సభ జనాగ్రహ సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లును వ్యతిరేకించిన విధానాన్ని ప్రజల్లోకి, మహిళల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు అరటి బాలాన్ని మరింత విస్తతంగా ధరించే విధంగా కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈ నెల 10న హైదరాబాద్‌లో తలపెట్టిన ప్రధానమంత్రి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్, సంతోష్‌గౌడ్, తలారి చిన్న, శ్రీకాంత్‌రెడ్డి, సి.హెచ్.వెంకటరమణ, నవారు మురళీధర్‌రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఉడత లక్ష్మీ, కె.బాబు, జయంతి, చింటూరెడ్డి, రామారావు, రమేష్‌రెడ్డి, రాజుస్వామి, బి.రాంబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 10న జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారీ బహిరంగ సభను విజయవందం చేద్దాం

## అత్తాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు సులిగే వెంకటేష్



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని అత్తాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు సులిగే వెంకటేష్ పిలుపునిచ్చారు. మోడీ మూడోసారి ప్రధానమంత్రి అయిన తరువాత మొదటిసారి ఈ నెల 10వతేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగబోయే బహిరంగ సభకు హాజరుకానున్నారన్నారు. నరేంద్రమోడీ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్ర కార్యాలయ సూచన మేరకు మంగళవారం రాజేంద్రనగర్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బర్కల స్వప్నరెడ్డి ఆధ్వర్యంలో మల్కిదాస్ హనుమాన్ దేవాలయంలో హైదర్‌గూడ, ఏనుగుల మైసమ్మ దేవాలయం నలందానగర్, ఏజీ కాలనీలో తోటి మహిళా కార్యకర్తలతో అర్చన, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 10వ తేదీన పరేడ్ గ్రౌండ్‌కి అధిక సంఖ్యలో సభలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పసుపుల సందీప్‌ముదిరాజ్, వనితరెడ్డి, నాగమణి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్‌చారి, కాడెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగిలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపల్ పరిధిలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నార్సింగి బీఆర్ఎస్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు కె.విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి అభిమానులు, పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మైనార్టీ అధ్యక్షుడు ముక్తార్, సయ్యద్ నిజాముద్దీన్, మాజీ వార్డు సభ్యులు దొబ్బ మల్లేష్, సీనియర్ నాయకులు నర్సింహ్మా, గణేష్, గణేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

**మహిళా నేతల సందడి...**

ఈ వేడుకల్లో మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా అధ్యక్షురాలు అనీషా బేగం నేతృత్వంలో సల్మాబేగం, ఫరీదా బేగం, సల్మా ఉనిస్సా బేగం, షబానా బేగం తదితరులు పాల్గొని కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సబితాఇంద్రారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఆమె నిండునూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, టియుడిఎఫ్‌సి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన వేడుకల్లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, టియుడిఎఫ్‌సి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి పూలబోకే అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రాజేంద్రనగర్ డైరీ ఫార్మ్ చౌరస్తాలో భారీ ఎత్తున కేక్ కటింగ్, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వందలాది మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మారెడ్డి, యాదయ్య మాట్లాడుతూ కెసిఆర్ బాటలో నడుస్తూ 15 ఏళ్లు మంత్రిగా ప్రజలకు సేవ చేసిన సబితా ఇంద్రారెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు ఆదర్శం. విద్యాశాఖ మంత్రిగా మన ఊరు-మన బడితో ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చిన ఘనత ఆమెదే. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, వార్డు కమిటీ సభ్యులు, యువజన నాయకులు వీర్లపల్లి నవీన్, సరికొండదుర్గేష్, గిరిబాబు నగేష్ , రఘు ముదిరాజ్ ,ముక్రం ఖాన్, హైమద్ పటేల్, రంజన్, రాజు గౌడ్, బండ్ల నరేందర్, గౌతమ్,రాము యాదవ్,శ్రీనివాస్ గౌడ్, తనేష్ గౌడ్ ,సారంగపాణి, అఖిరా నందన్, నారాయణస్వామి, యాదగిరి, రాకేష్ ,బాలు, రాజు విజయ్, ఆకాష్ ,నీరజ్ అఖిల్, నాని ,రెహమాన్ షబ్బీర్, ఇబ్రహీం ,నవదీప్ ,అనుదీప్ రెడ్డి అశ్వక్, జిఎం ఖాన్, సందీప్, శివకుమార్, రాజు,మహేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు



గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదినం సందర్భంగా మణికొండ, నెక్నాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా ప్రకాష్ గౌడ్ నిలిచారని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మహమ్మద్ బషీర్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఏర్పుల కుమార్, లక్ష్మీ శ్రీ , మాజీ కౌన్సిలర్లు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభినందనలు తెలిపారు.




# గోవధకు పాల్పడే వారిపై, అక్రమంగా తరలించే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి

## విశ్వ హిందూ పరిషత్ ఆర్యనగర్ జిల్లా అధ్యక్షులు దీపక్‌యాదవ్

**గండిపేట(క్రైం మిర్రర్):** గోవధకు పాల్పడే వారిపై, అక్రమంగా తరలించే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని విశ్వ హిందూ పరిషత్ ఆర్యనగర్ జిల్లా అధ్యక్షులు దీపక్‌యాదవ్ కోరారు. మంగళవారం డీసీపీ, అడిషన్ డీసీపీ, ఏసీపీ, అత్తాపూర్, మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్ సీఐలను కలిసి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలులో ఉన్న గోవధ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. గోవధకు పాల్పడే వారిపై, అక్రమంగా తరలించే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. హిందువుల ఆరాధ్య దైవం గోవు వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం, పోలీసు యంత్రాంగంపై ఉందన్నారు. 1977 సంవత్సరంలో గోరక్ష చట్టాలను రాజ్యంగా బద్ధంగా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యనగర్ జిల్లా గోరక్ష ప్రముఖ్ కె.శ్రీకాంత్, ఆర్యనగర్ జిల్లా భజరంగ్ దళ్ కోకన్వీనర్ కార్తీక్, సందీప్, ఉజ్వల్, శ్రావణ్, ప్రేమ్, నాని, సామ రాహుల్‌రెడ్డి, సూరెడ్డి వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

## ది సిటిజన్ కౌన్సిల్ ప్రతినిధి బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించడం సరైన పద్ధతి అని ది సిటిజన్ కౌన్సిల్ ప్రతినిధి బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ వట్టినాగులపల్లి పరిసరాల్లో అక్రమ మైనింగ్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. హైడ్రా ఇటీవల చేపట్టిన చర్యలు సమస్య పూర్తిస్థాయిని పరిష్కరించలేకపోయిందన్నారు. అక్రమ మైనింగ్ కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు ఇది పర్యావరణానికి తిరుగులేని నష్టం కలిగించడం, సహజ నవరుల నాశనం, ప్రభుత్వానికి సైనియరేజ్ ఆదాయంలో భారీ నష్టానికి దారి తీస్తుందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనుమతి లేని తవ్వకాలపై సిబి-సిఐడి దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. సైనియరేజ్ నష్టంపై పది రెట్లు వరకు కఠినమైన జరిమానాలు విధించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిని ప్రభుత్వ కాంట్రాక్టుల నుంచి బ్లాక్ లిస్ట్? చేయాలన్నారు. మళ్లీ ఇలాంటి కార్యకలాపాలు జరగకుండా యంత్రాలను స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రజా ఆస్తుల పరిరక్షణ, పర్యావరణ రక్షణ, బాధ్యతను నిర్ధారించడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలన్నారు.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 6-5-2026


# నిర్లక్ష్యపు నీడలో చింతపల్లి పోలీస్ స్టేషన్

**అసంపూర్ణ భవనానికి మోక్షమెప్పుడు?**

**చింతపల్లి రక్షకభటులకు తప్పని ఇరుకు కష్టాలు**

**వాస్తు దోషమో.. అధికారుల అలసత్వమో!**

**ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని పోలీస్ స్టేషన్ నిర్మాణం.. శిథిలావస్థలో నూతన భవనం..**



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని చింతపల్లి మండలంలో శాంతిభద్రతలను పర్యవేక్షించాల్సిన రక్షకభటుల పరిస్థితి, ప్రస్తుతం 'దీపం ఉన్నా చీకటి' అన్న చందంగా మారింది. ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కల్పించే పోలీస్ వ్యవస్థే, సరైన వసతులు లేక సతమతమవుతుండటం గమనార్హం. గత కొన్నేళ్లుగా సాగుతున్న చింతపల్లి నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయి, ప్రస్తుతం అది ఒక అసంపూర్ణ శిథిలాల్లా దర్శనమిస్తోంది. నిధుల కొరతతోనో లేక పర్యవేక్షణ లోపంతోనో కానీ, ఏళ్లు గడుస్తున్నా నిర్మాణం పూర్తి కాకపోవడంతో అటు సిబ్బందికి, ఇటు ఫిర్యాదుదారులకు కష్టాలు తప్పడం లేదు..! ప్రస్తుతం ఉపయోగిస్తున్న పాత భవనం అత్యంత ఇరుకుగా ఉండటమే కాకుండా, కనీస మౌలిక సదుపాయాలు లేక అధ్వాన్నంగా తయారైంది. వర్షాకాలంలో భవనం నిమ్ము రావడం, రికార్డులు భద్రపరిచేందుకు చోటు లేకపోవడం లాంటి, సమస్యలు విధి నిర్వహణలో ఆటంకంగా మారాయి. దీనికి తోడు, ఈ పాత భవనానికి 'వాస్తు దోషం' ఉందన్న ప్రచారం పోలీసు వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఇక్కడ పనిచేసే అధికారులకు వరుస బదిలీలు కావడం, ఉన్నట్టుండి సస్పెన్షన్లకు గురికావడం వంటి, పరిణామాలు సిబ్బందిలో ఒక రకమైన ఆందోళనను, అభద్రతా భావాన్ని కలిగిస్తున్నాయి.! కేవలం సాంకేతిక అంశాల వల్లనో లేక వాస్తు ప్రభావం వల్లనో తెలియదు కానీ, చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేయడమంటేనే అధికారులు భయపడే పరిస్థితి నెలకొంది. ఒకవైపు ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ గురించి గొప్పగా చెబుతున్నా, క్షేత్రస్థాయిలో ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రజలకు, కూర్చోవడానికి కూడా కొన్ని పోలీస్ స్టేషన్ లలో చోటు లేని పరిస్థితి ఉండటం విచారకరం. చింతపల్లిలో నూతన భవనం అందుబాటులోకి వస్తే, ఆధునిక వసతులతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని, సిబ్బంది కూడా ఉత్సాహంగా పని చేయగలుగుతారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు ఇకనైనా కాలయాపన చేయకుండా, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించి, ప్రవేశానికి ముహూర్తం ఖరారు చేయాలని, మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేయడం ద్వారా, ప్రభుత్వ ఆస్తులు వృధా కాకుండా చూసుకోవడంతో పాటు, రక్షకభటులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.. ప్రస్తుతం పోలీస్ స్టేషన్ నిర్మాణ ప్రాంగణం, రైతులకు వడ్లు ఎండబెట్టుకోవడం కోసం ఉపయోగపడుతుంది..



# యువతికి పునర్జన్మ ప్రసాదించిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు

**అరుదైన పోస్ట్-అబార్షన్ సమస్య నుంచి ప్రాణాలను కాపాడి, గర్భాశయాన్ని సంరక్షించిన నిపుణుల బృందం**



**గండిపేట(క్రైం మిర్రర్):** గర్భస్రావం అనంతరం తలెత్తిన అత్యంత అరుదైన, ప్రాణాపాయకరమైన వైద్య సమస్యను హైదరాబాద్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు అత్యాధునిక మల్టీడిసిప్లినరీ చికిత్సతో విజయవంతంగా పరిష్కరించారు. 32 ఏళ్ల యువతి ప్రాణాలను కాపాడటమే కాకుండా, ఆమె గర్భాశయాన్ని సంరక్షించి భవిష్యత్తులో తల్లి అయ్యే అవకాశాన్ని కూడా రక్షించారు. గతంలో సిజేరియన్ డెలివరీ, పునరావృత గర్భస్రావాల చరిత్ర కలిగిన ఈ మహిళ, ఆరు వారాల గర్భధారణలో మిస్డ్ అబార్షన్ కారణంగా స్థానికంగా డిఅండ్‌సి చేయించుకున్నారు. అనంతరం 25 రోజులకుపైగా నిరంతర రక్తస్రావంతో బాధపడుతూ అత్యవసర పరిస్థితిలో మెడికవర్ హాస్పిటల్స్‌ను ఆశ్రయించారు. సాధారణ వైద్య చికిత్సకు స్పందించకపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. మెడికవర్ నిపుణులు నిర్వహించిన అధునాతన ఎంఆర్‌ఐ, ఇతర ఇమేజింగ్ పరీక్షల్లో గర్భాశయంలో మూడు ప్రధాన సమస్యలు బయటపడ్డాయి. రిటైన్డ్ ప్రొడక్ట్స్ ఆఫ్ కన్సెప్షన్ (ఆర్‌పిఓసి) అంటే గర్భస్రావం తర్వాత గర్భాశయంలో మిగిలిపోయిన కణజాలం, యుటెరైన్ ఆర్టీరియోవీనస్ మాల్ఫార్మేషన్ (ఏవిఎం) అంటే అసాధారణ రక్తనాళాల కలయిక, అలాగే పాత సిజేరియన్ మచ్చ వద్ద పలచబడిన గర్భాశయ పొర (స్కార్ నిచ్ / ఇస్త్మోసీల్). ఈ మూడు సమస్యలు కలిసివచ్చినప్పుడు తీవ్ర రక్తస్రావం, ప్రాణాపాయం, గర్భాశయం తొలగించే పరిస్థితి ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రోగి వయస్సు, భవిష్యత్ మాతృత్వాన్ని దృష్టిలో ఉంచుకుని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు గర్భాశయాన్ని కాపాడేలా దశలవారీ ప్రత్యేక చికిత్స ప్రణాళికను అమలు చేశారు. మొదటగా డా. సాయి తేజ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్, యుటెరైన్ ఆర్టరీ ఎంబోలైజేషన్ అనే అత్యాధునిక ప్రక్రియ ద్వారా అసాధారణ రక్తప్రవాహాన్ని నియంత్రించి, ప్రాణాపాయకర రక్తస్రావ ప్రమాదాన్ని తగ్గించారు. తదుపరి డా. పేరం పృథ్వి కన్సల్టెంట్ రోబోటిక్, లాపరోస్కోపిక్ గైనకాలజికల్ సర్జన్, అత్యంత క్లిష్టమైన మినిమల్లి ఇన్వేసివ్ శస్త్రచికిత్స ద్వారా గర్భాశయంలో నిలిచిపోయిన కణజాలాన్ని తొలగించడంతో పాటు, పాత సిజేరియన్ మచ్చ కారణంగా పలచబడిన గర్భాశయ పొరను (స్కార్ నిచ్) విజయవంతంగా సరిచేశారు. ఈ సందర్భంగా డా. పేరం పృథ్వి మాట్లాడుతూ ఈ కేసు కేవలం ఒక క్లిష్టమైన వైద్య సవాలు మాత్రమే కాదు, ఒక యువతి మాతృత్వ భవిష్యత్తును కాపాడే బాధ్యత కూడా. సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో ప్రాణరక్షణ కోసం హిస్టరెక్టమీ చేయాల్సి వస్తుంది. అయితే మా మల్టీడిసిప్లినరీ ప్రణాళిక, మినిమల్లి ఇన్వేసివ్ శస్త్రచికిత్సతో గర్భాశయాన్ని సంరక్షించగలిగాం. ఇది మా బృందానికి గొప్ప విజయం అన్నారు. డా. సాయి తేజ మాట్లాడుతూ ఏవిఎం కారణంగా శస్త్రచికిత్స సమయంలో తీవ్ర రక్తస్రావం జరిగే ప్రమాదం ఉంది. యుటెరైన్ ఆర్టరీ ఎంబోలైజేషన్ ద్వారా ముందుగానే రక్తప్రవాహాన్ని నియంత్రించడం వల్ల సర్జరీ మరింత సురక్షితంగా పూర్తిచేయగలిగాం. రేడియాలజీ, గైనకాలజీ విభాగాల సమన్వయం ఈ విజయానికి ప్రధాన కారణం అన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండగా ప్రస్తుతం ఆమె పూర్తి కోలుకుని ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ అరుదైన విజయం మెడికవర్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక ఇమేజింగ్, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ, మినిమల్లి ఇన్వేసివ్ గైనకాలజీ నైపుణ్యాలకు నిదర్శనంగా నిలిచింది. అత్యంత క్లిష్టమైన మహిళా ఆరోగ్య సమస్యలకూ ప్రాణాలను, మాతృత్వాన్ని కాపాడే ఆధునిక వైద్య సేవలను అందిస్తూ మెడికవర్ హాస్పిటల్స్ మరోసారి తన వైద్య ప్రతిభను చాటుకుంది.

# సెప్టిక్ షాక్ తో కిడ్నీ సమస్య -- యశోద వైద్యుల అత్యాధునిక చికిత్సతో ప్రాణాపాయం నుంచి బయటపడిన రోగి




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సెప్టిక్ షాక్‌తో మల్టీ ఆర్గన్ డిస్‌ఫంక్షన్, ఆక్యుట్ కిడ్నీ ఇంజరీతో బాధపడుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన 51 ఏళ్ల మహిళకు యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్‌లో విజయవంతంగా చికిత్స అందించారు. కమ్యూనిటీ-అక్వైర్డ్ న్యూమోనియా (సి పి ఏ) కారణంగా పరిస్థితి వి షమించి, శ్వాస ఇబ్బంది, కాళ్ల వాపు, మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలతో రోగి అత్యవసరంగా ఆసుపత్రిలో చేరారు.డా. చెతన్ వీరమనేని నేతృత్వంలోని నెఫ్రాలజీ, పుల్మనాలజీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల సమన్వయంతో రోగికి సమగ్ర చికిత్స అందించారు. అధునాతన డయాలిసిస్ విధానాలు అయిన సి ఆర్ ఆర్ టి (సాఇఅతీఅం ఫిల్టర్‌తో) మరియు అనంతరం సాజుణ సెషన్లు నిర్వహించి, శరీరంలో చేరిన విషతుల్యాలను తొలగించారు. న్యూమోనియా మరియు ప్లూరల్ ఎఫ్యూషన్‌కు ప్రత్యేక యాంటీబయోటిక్స్, శ్వాస సహాయక చికిత్స అందించగా, హృదయ పనితీరును స్థిరపరచడానికి అవసరమైన చికిత్సలు కూడా చేశారు. సమయానికి చేపట్టిన చికిత్స, మల్టీ-డిసిప్లినరీ వైద్య బృందం సమన్వయం, ఆధునిక సాంకేతిక సదుపాయాల వల్ల రోగి ఆరోగ్యం మెరుగై ఎటువంటి క్లిష్టతలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు. ఇలాంటి క్లిష్టమైన సెప్సిస్ కేసుల్లో త్వరితగతిన చికిత్స అందించడం ప్రాణాలను కాపాడడంలో కీలకమని వైద్యులు తెలిపారు. యశోద ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక ఐసీయూ సదుపాయాలు, హై-ఎండ్ డయాలిసిస్ యంత్రాలు, అనుభవజ్ఞులైన వైద్యుల బృందం అత్యాధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల బృందం అందుబాటులో ఉండటం వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులకు విజయవంతంగా చికిత్స చేయగలుగుతున్నామని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర తెలిపారు. సంక్లిష్ట కిడ్నీ వ్యాధులకు సురక్షితమైన వైద్యం అందించడంలో తమ ఆసుపత్రి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు.



## యాసిన్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**కూకట్ పల్లి, మే 05 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు యాసిన్ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మంగళవారం ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ యాసిన్ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎమ్మెల్యే నివాసానికి చేరుకోని పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పీకర్ ఆకాంక్షించారు. తమ నివాసానికి వచ్చి శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్‌కి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా వోడ్నాల శ్రీనివాస్



**రామకృష్ణాపూర్ మే 5 (క్రైమ్ మిర్రర్) :** క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షునిగా వోడ్నాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగానే ఈ నియామకం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి ప్రతిపాదనను పరిశీలించి,ఎంపికను ఖరారు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని,పట్టణంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని చెప్పారు.స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**గజమాలతో సత్కరించి గదను అందచేసిన మాజీ వార్డు మెంబెర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్త బృందం**



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్ జన్మదినం సందర్భంగా బాబుల్ రెడ్డి నగర్ మాజీ వార్డు మెంబర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్త తన బృందంతో కలిసి ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఘనంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా ఎమ్మెల్యేకు గజమాల వేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను ఆనందంగా నిర్వహించారు.సోమ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాళిదాస్, కిషోర్, రవి, సోమ సందీప్ గుప్తా, జగన్, అరుణ్, మల్లేష్ గుప్తా,పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



## మైలార్ దేవ్ పల్లిలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన సంబరాలు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మైలార్ దేవ్ పల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆయనకు ఆయురారోగ్యాలతో పాటు ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, కాశీగారి యాదగిరి, యాంజల మహేష్ రాజ్, కైరం కొండా శ్రీనివాస్, పున్న కృష్ణయ్య, దొంత రాజు, బిర్రు రాధాకృష్ణ, మామిడి శెట్టి యాదగిరి, ఎస్,నారాయణ, బసప్ప, ఒగ్గు జనార్దన్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపారు....

## ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన రాపోలు సత్తయ్య నేత





గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ): రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ కి ఆయన జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాపోలు సత్తయ్య ఘనంగా శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాపోలు సత్తయ్య నేత నేరుగా ఎమ్మెల్యేను కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటూ, నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## పెద్దంపేటలో పేకాట గుట్టు రట్టు..!!

### ఆరుగురు పట్టుబాటు, నగదు, బైక్స్, ఫోన్లు స్వాధీనం



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం పెద్దంపేట శివారు ప్రాంతంలో అక్రమంగా కొనసాగుతున్న పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ముందస్తు సమాచారం మేరకు పక్కా ప్రణాళికతో దాడి చేపట్టిన పోలీసులు అక్కడ పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో మొత్తం ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ. 32,490 నగదు, 7 బైక్‌లు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్థావరం కొంతకాలంగా రహస్యంగా కొనసాగుతుండగా, స్థానికుల ఫిర్యాదులతో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పేకాట స్థావరాలు గ్రామీణ ప్రాంతాల్లో యువతను దారితప్పిస్తున్నాయని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. అరెస్ట్ చేసిన వారిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికులు పోలీసుల ఈ చర్యను స్వాగతిస్తూ, ఇటువంటి దాడులు మరింత పెంచాలని కోరుతున్నారు. మహాదేవపూర్ మండలంలో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారని అధికారులు తెలిపారు.

# కాలప్రవాహం – మారుతున్న లోకం

**కాలం ఒక అవిశ్రాంత బాటసారి. అది ఎవరి కోసమూ ఆగదు, దేనికీ తలవంచదు. మన కళ్ళముందే క్షణాలు నీటి బుడగల్లా జారిపోతుంటాయి. నిన్నటి వైభవం నేడు లేదు. నేటి సంచలనం రేపటి జ్ఞాపకం కాకపోవచ్చు. ఈ అనంతమైన మహాప్రవాహంలో మనిషి ఒక చిన్న అల లాంటివాడు నిరంతరం ముందుకు సాగడం తప్ప మరో మార్గం లేని గమ్యగామి. క్షణం క్షణం మారే లోకం అనేది కేవలం సినీ కవుల కల్పన మాత్రమే కాదు, మన అస్తిత్వానికి అద్దం పట్టే పరమ సత్యం. ఈ మార్పు తత్వాన్ని మనస్ఫూర్తిగా స్వీకరించినవాడే నిజమైన జ్ఞాని.**

ఈ సంక్షుభిత ప్రవాహంలో తనకంటూ ఒక దిశను నిర్దేశించుకున్నవాడే అసలైన ధీరుడు.సర్వం క్షణికం అని గౌతమ బుద్ధుడు ఏనాడో బోధించాడు. ప్రపంచంలోని ప్రతి వస్తువు, ప్రతి భావం క్షణక్షణం మారుతూనే ఉంటుందని ఆయన సారాంశం. గ్రీకు తత్వవేత్త హెరాక్లిటస్ దీనినే మరో కోణంలో విశ్లేషిస్తూ, మీరు ఒకే నదిలో రెండుసార్లు అడుగు పెట్టలేరు అన్నాడు. అంటే, రెండోసారి మీరు అడుగు పెట్టేటప్పటికి ఆ నీరు వెళ్ళిపోయి కొత్త నీరు వచ్చి చేరుతుంది. మన భారతీయ వేదాంతం ఇంకాస్త లోతుగా వెళ్లి, నదీ ప్రవాహంలో నీళ్ళు మారినా నది మారదు అని మారుతున్న జగత్తులో మారని ఆత్మతత్వాన్ని గుర్తుచేసింది. నాగరికతలు పుట్టినా, సామ్రాజ్యాలు కూలిపోయినా ప్రకృతి నేర్పే పాఠం ఒక్కటే మార్పు అనేది సృష్టి యొక్క శాశ్వత నియమం.ఆకాశాన్ని తాకే హిమాలయాలు సైతం కాలక్రమంలో రూపాంతరం చెందుతాయి. కఠినమైన శిలలు మట్టిగా మారి ప్రాణకోటికి ఆధారాన్నిస్తాయి. పచ్చని అడవులు కాంక్రీట్ అరణ్యాలుగా మారుతుంటాయి, రేపు అవే నగరాలు శిథిలమై చరిత్రలో కలిసిపోవచ్చు. ఈ బ్రహ్మాండమైన పరివర్తన చక్రంలో ప్రకృతిలోని ప్రతి అణువూ పాలుపంచుకుంటున్నప్పుడు, మనిషి మాత్రం ఎందుకు స్తబ్ధంగా ఉండాలని కోరుకుంటాడు? మన ఆలోచనలు, మన దృక్పథం, మన జీవనశైలి మారనంత కాలం ఈ మారుతున్న లోకంలో మనం వెనుకబడిపోతాం. మార్పును చూసి భయపడటం అంటే ఎదిగే అవకాశాన్ని కాలదన్నుకోవడమే.కేవలం రెండు దశాబ్దాల కాలాన్ని ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే మనం ఎంతటి విప్లవాత్మక మార్పుల మధ్య ఉన్నామో అర్థమవుతుంది. ఒకప్పుడు సెల్ ఫోన్ అనేది హోదాకు చిహ్నం, సంపన్నుల విలాసం. కానీ నేడు అది శ్వాస అంతటి అవసరంగా మారింది. పది సంవత్సరాల క్రితం సోషల్ మీడియా అంటే కేవలం పాత స్నేహితులను కలుసుకునే వేదిక. కానీ నేడది గ్లోబల్ మార్కెట్, రాజకీయ రణక్షేత్రం, సామాజిక ఉద్యమాల పురిటిగడ్డ.ఇప్పుడు మన కళ్ళముందు కృత్రిమ మేధ (Artificial Intelligence) ఒక భారీ సుడిగాలిలా విరుచుకుపడుతోంది. ఇది మానవ మేధస్సుకే సవాలు విసురుతోంది. రోబోలు శస్త్రచికిత్సలు చేస్తున్నాయి, అద్భుతమైన చిత్రాలను గీస్తున్నాయి, కవిత్వంతో మనల్ని మురిపిస్తున్నాయి. మరి ఇది మనిషి ఉనికికి ముప్పా లేక పురోగతికి ఒక సోపానమా? ఈ ప్రశ్న నేటి ఆధునిక మానవుడిని వెంటాడుతోంది.చరిత్రను గమనిస్తే, ఏ మార్పైనా ప్రారంభంలో భయాన్ని కలిగిస్తుంది. కంప్యూటర్లు వచ్చిన కొత్తలో ఉద్యోగాలు ఊడిపోతాయి అని పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. కానీ కంప్యూటర్ రంగం వేల సంఖ్యలో కొత్త వృత్తులను సృష్టించి, లక్షలాది మందికి ఉపాధి కల్పించింది. ఇంటర్నెట్ ప్రారంభమైనప్పుడు మానవ సంబంధాలు తెగిపోతాయి అని భయపడ్డారు. కానీ అదే ఇంటర్నెట్ నేడు ప్రపంచాన్ని ఒక చిన్న గ్లోబల్ విలేజ్‌గా మార్చివేసింది. సాంకేతికత తెచ్చే మార్పు స్వతహాగా మంచిది కాదు, చెడ్డదీ కాదు.మనం దాన్ని ఏ దిశలో వాడుతామనే దానిపైనే మన భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.

క్షణం క్షణం మారే ఈ లోకంలో సమాజం కూడా తన పాత ముసుగులను తొలగించుకుంటోంది. ఒకప్పుడు పెద్దల మాట చద్దిమూట అన్నది సామెత. కానీ నేడు శాస్త్రీయత లేని పాత ఆచారాలు పాత మాట గా కొట్టివేయబడుతున్నాయి. స్త్రీల సమానత్వం, దళిత సాధికారత, అణగారిన వర్గాల హక్కులు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు నేడు మునుపెన్నడూ లేనంతగా చర్చకు వస్తున్నాయి. ఒకప్పుడు వీటి గురించి మాట్లాడటమే నిషిద్ధం అనుకున్న కాలం పోయి, ఇప్పుడు న్యాయస్థానాలు, పార్లమెంట్‌లు వీటిపై చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నాయి.

ఇది పరిణామం. మానవ నాగరికత సరైన దిశలో పయనిస్తోందనడానికి ఇది ఒక నిదర్శనం. అయితే, ఈ మార్పు నాణేనికి మరో పార్శ్వం కూడా ఉంది. ఆధునికత వేగంలో మన కుటుంబ వ్యవస్థ బలహీనపడుతోందన్నది కాదనలేని సత్యం. ఉమ్మడి కుటుంబాలు మాయమై, తలా ఒక గదిలో మొబైల్ స్క్రీన్ల వెనుక బందీలవుతున్న తరం పుట్టుకొస్తోంది. ఆత్మీయ పలకరింపుల కంటే సామాజిక మాధ్యమాల్లో లైకులు ముఖ్యం అనుకునే పరిస్థితి ఒంటరితనాన్ని పెంచుతోంది. ఈ క్రమంలో మనం ఏ విలువలను శాశ్వతంగా పట్టుకోవాలో, ఏ పాత చింతకాయ పచ్చడి ఆచారాలను వదులుకోవాలో నిర్ణయించుకోవాల్సిన గురుతర బాధ్యత మనపై ఉంది.బాహ్య ప్రపంచం ఇంత వేగంగా మారిపోతుంటే, మనిషికి అసలు శాంతి అనేది ఎక్కడ దొరుకుతుంది? అన్నీ మారుతున్న చోట ఏదైనా స్థిరంగా ఉంటుందా? నిశ్చయంగా ఉంటుంది. అది మనిషి అంతరంగంలో ఉండే మానవీయ విలువలు. యుగాలు మారినా, ఖండాలు మారినా ప్రేమ అనే భావన మారదు. కాలం ఎంతగా పరుగెత్తినా కరుణ, నిజాయితీ, దయ వంటి గుణాలు తమ విలువను కోల్పోవు. సాంకేతికత మారవచ్చు, వేషభాషలు మారవచ్చు, కానీ ఎదుటివారి కష్టంలో పాలుపంచుకునే మంచితనం ఏ కాలానికైనా ఒకేలా ఉంటుంది.

మన పూర్వీకులు బోధించిన “సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్” (సత్యాన్ని పలకాలి, ప్రియంగా పలకాలి) అనే సూత్రం నేటి డిజిటల్ యుగంలోనూ అత్యంత అవసరం. తల్లి పాడే జోలపాటలోని వాత్సల్యం, రైతు పొలంలో చిందించే చెమటలోని పవిత్రత, గురువు శిష్యుడికి ఇచ్చే మార్గదర్శనం ఇవి కాలాతీతమైనవి. మారే లోకంలో ఈ విలువలే మనకు లంగరు (Anchor) లాంటివి. ఈ పునాదులు బలంగా ఉంటే, ఎంతటి మార్పుల తుఫాను వచ్చినా మనం మన వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా నిలబడగలం.ప్రకృతి మనకు ఎన్నో గొప్ప పాఠాలు నేర్పుతుంది. తుఫాను వచ్చినప్పుడు వంగని చెట్టు నేలకూలుతుంది, కానీ గాలితో పాటు వంగే మొక్క ప్రాణాన్ని నిలుపుకుంటుంది. మానవ జీవితం కూడా సరిగ్గా ఇలాంటిదే. మార్పును ఎదిరించేవారు కాలక్రమంలో విరిగిపోతారు. కానీ మార్పుతో పాటు తనను తాను మలుచుకుంటూ, కొత్త విషయాలు నేర్చుకుంటూ ముందుకు సాగేవారు విజేతలుగా నిలుస్తారు.చరిత్ర గతిని మార్చిన మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులు మార్పును చూసి భయపడలేదు. సమాజంలోని కుళ్ళిన వ్యవస్థలను మార్చడమే లక్ష్యంగా వారు పోరాడారు. మార్పు అనేది ఒక విపత్తు కాదు, అది ఒక సానుకూల శక్తి అని వారు నిరూపించారు. మన ఇళ్ళలో, మన ఉద్యోగాల్లో, మన దైనందిన జీవితంలో కొత్త సవాళ్లు ఎదురైనప్పుడు వాటిని భయంతో కాకుండా కుతూహలంతో చూడటం నేర్చుకోవాలి. కొత్త రకం ఆహారం, కొత్త ప్రదేశం, కొత్త టెక్నాలజీ ఏదైనా సరే, అది మనకు కొత్త పాఠాన్ని నేర్పుతుందన్న ఆశతో స్వాగతించాలి.ఈ గ్లోబల్ మార్పుల అలలు మన తెలుగు గడ్డను కూడా బలంగా తాకుతున్నాయి. ఒకప్పుడు పచ్చని పొలాలు, ఎడ్ల బండ్లు జీవన చిత్రంగా ఉన్న తెలుగు నేల నేడు ఐటీ హబ్‌లకు చిరునామాగా మారింది. మన గ్రామాలు పట్టణాలుగా మారుతున్నాయి. మన తెలుగు తేజాలు నేడు అమెరికా నుండి ఆస్ట్రేలియా వరకు ప్రపంచంలోని ప్రతి మూలనా తమ ముద్ర వేస్తున్నారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ళ వంటి వారు తెలుగు వారి మేధస్సును విశ్వవ్యాప్తం చేశారు. ఇది మనందరికీ గర్వకారణం.కానీ ఈ పరుగులో మనం దేనిని కోల్పోతున్నామో ఒక్క క్షణం ఆలోచించాలి. మాతృభాషను పక్కన పెట్టి పరభాష వ్యామోహంలో పడిపోతున్నామా? గ్రామాల్లో ఒంటరిగా మిగిలిపోతున్న వృద్ధ తల్లిదండ్రుల ఆవేదనను వింటున్నామా? ప్రపంచాన్ని జయించే క్రమంలో మన మూలాలను,



సంస్కృతిని మర్చిపోకూడదు. ఇంగ్లీషును ఆయుధంగా వాడుకుంటూనే, తెలుగును ప్రాణంగా ప్రేమించాలి. ఆధునికతను ఆహ్వానిస్తూనే, మన సంప్రదాయాల్లోని మంచితనాన్ని కాపాడుకోవాలి. మార్పును స్వీకరించడమంటే మన అస్తిత్వాన్ని వదులుకోవడం కాదు, మన అస్తిత్వాన్ని మరింత మెరుగుపరచుకోవడం.జీవితం అంటేనే ఒక నిరంతర ప్రయాణం. ప్రతి ఉదయం మనకు ఒక కొత్త అవకాశాన్ని మోసుకొస్తుంది. మనం ఎదుర్కొనే ప్రతి ఇబ్బంది ఒక పాఠాన్ని నేర్పుతుంది. మార్పును ఒక భారంగా కాకుండా, ఒక వరంగా భావించగలిగితే ఈ ప్రపంచం మనకు ఎంతో అందంగా కనిపిస్తుంది.నది ప్రవాహాన్ని ఎవరూ అడ్డుకోలేరు, కానీ ఆ ప్రవాహంలో తన పడవను ఏ దిశగా నడపాలో నావికుడే నిర్ణయించుకోవాలి. అలాగే కాలాన్ని మనం ఆపలేము, కానీ ఆ కాలంలో మనం ఎలా జీవించాలి, ఎలాంటి జ్ఞాపకాలను మిగల్చాలి అనేది మన చేతుల్లోనే ఉంది. మార్పు అనేది జీవితం మనకు చేసే ఒక ఆహ్వానం. ఆ పిలుపును అందుకుని, మన విలువలను పట్టుకుని, దృఢ నిశ్చయంతో ముందుకు సాగే మనిషే ఈ మారే లోకంలో అసలైన విజేత.గుర్తుంచుకోండి, గడిచిన కాలం మళ్ళీ రాదు. కానీ రాబోయే కాలం మీ ఆలోచనల మీద, మీరు చేసుకునే మార్పుల మీద ఆధారపడి ఉంటుంది. ఈ క్షణం మారుతోంది... మీరు కూడా ఆ మార్పుతో పాటు ఎదుగుతారా? లేదా గతం అనే నీడలోనే ఉండిపోతారా? నిర్ణయం మీదే. కాలమే గురువు మార్పే పాఠం జీవితమే ఒక అద్భుతమైన పరీక్ష.




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169


# మిస్సైన బాలిక సురక్షితంగా గుర్తింపు

### 30 బృందాలతో పోలీసుల గాలింపు -- 10 రోజుల తర్వాత పాప ఆచూకీ

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 5:** మిర్యాలగూడ పట్టణంలో మిస్సైన ఏడేళ్ల బాలికను పోలీసులు భగీరథ ప్రయత్నంతో సురక్షితంగా గుర్తించి తల్లికి అప్పగించారు. ఈ మేరకు డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు మంగళవారం సాయంత్రం వివరాలు వెల్లడించారు.రాజీవ్‌నగర్‌కు చెందిన దివ్య అనే మహిళ కుమార్తె లక్ష్మి (7) ఏప్రిల్ 25న మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయింది. కుటుంబ సభ్యులు విస్తృతంగా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఏప్రిల్ 27న బాలిక అమ్మమ్మ తొణుగురు దుర్గ 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి, అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారమివ్వడంతో పాటు బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు అంటించారు. సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహించారు. అయినప్పటికీ పది రోజులపాటు బాలిక ఆచూకీ దొరకలేదు.దీంతో పోలీసులు గాలింపును మరింత ముమ్మరం చేశారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో 30 మంది సిబ్బందిని 30 బృందాలుగా విభజించి పట్టణాన్ని జల్లెడ పట్టారు. ఈ క్రమంలో గత కొద్ది రోజులుగా బాలికను ఆశ్రయిస్తున్న ఓ మహిళను గుర్తించి, మంగళవారం ఆమె ద్వారా పాపను సురక్షితంగా పోలీసుల వద్దకు తీసుకొచ్చారు.తల్లి, అమ్మమ్మ సమక్షంలో బాలికను స్త్రీశిశు సంక్షేమ శాఖ అధికారులకు అప్పగించారు. అనంతరం ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ కె.



నాగమణి ద్వారా నల్లగొండ బాలసదన్‌కు తరలించారు.బాలికను సురక్షితంగా గుర్తించడంలో కృషి చేసిన పోలీసు సిబ్బంది, సమాచారంతో సహకరించిన మీడియా ప్రతినిధులను నల్లగొండ ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# అసలు మీ ప్రాబ్లం ఏంటి.. విలేకరిపై ఫైర్ అయిన పూజా హెగ్డే!



విలేకరిపై హీరోయిన్ పూజా హెగ్డే ఫైర్ అయింది. అసలు నీ ప్రాబ్లం ఏంటి బాస్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కూల్‌గా ఉండే పూజా ఇంతలా ఫైర్ అవ్వడానికి గల కారణం..విలేకరి ఓ ప్రశ్నను పదే పదే అడగడమే. ఎన్నిసార్లు సమాధానం చెప్పినా.. మళ్లీ అదే ప్రశ్న అడగడంతో పూజా ఫైర్ అయింది. ఇంతకీ విలేకరి అడిగిన ప్రశ్న ఏంటి?

అదృష్టం అనుకుంటే అనుకోండి

వరుస అపజయాలతో సతమతమవుతున్న పూజా హెగే )కి 'దేవా' (%ణవఘు%)మూవీ మంచి ఉపశమనం ఇచ్చింది. షాహిద్ కపూర్ హీరోగా నటించిన ఈ చిత్రం జనవరి 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి టాక్ సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో షాహిద్‌తో కలిసి పూజా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. పూజా సమాధానం చెప్పిన తర్వాత కూడా సదరు విలేకరి 'మీరు సినిమాలు ఎలా ఎంచుకుంటారు? స్టార్ హీరోల చిత్రాలైతేనే చేస్తారా?'అని మళ్లీ అడిగాడు. ఇలా స్టార్ హీరోలపైనే వరుస ప్రశ్నలు వేయడంతో పూజా హెగ్డే సహనాన్ని కోల్పోయింది. 'అసలు మీ సమస్య ఏంటి? ఏం సమాధానం కావాలి' అంటూ ఫైర్ అయింది. దీంతో షాహిద్ వెంటనే కలగజేసుకొని మ్యాటర్‌ని డైవర్ట్ చేశాడు.'నువ్వు యాక్ట్ చేసిన స్టార్ హీరోలంటే అతడికి ఇష్టం అనుకుంటా.

# స్కూల్ టీచర్‌పై నాకు క్రష్ ఉండేది : మీనాక్షి చౌదరి

నటి మీనాక్షి చౌదరి ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పుకోచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజీ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# 'పద్మావత్' ఆఫర్‌ను తిరస్కరించా!



తరచూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటుంది అగ్ర కథానాయిక కంగనారనౌత్. తాజాగా ఆమె ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ లక్ష్యంగా తీవ్ర ఆరోపణలు చేసింది. ఆయన పేరు ప్రస్తావించకుండానే విమర్శలను ఎక్కుపెట్టింది. 'పద్మావత్' చిత్రంలో ఆయన ఇచ్చిన ఆఫర్‌ను తిరస్కరించానని చెప్పింది.పెద్ద దర్శకుల సినిమాల్లో నాయికల పాత్రలకు ఏమాత్రం ప్రాధాన్యత ఉండదని, వారికి ఓ పావుగంట మాత్రమే స్క్రీన్ టైమ్ కేటాయిస్తారని, వారి పాత్రల్ని తక్కువ చేసి చూపిస్తారని చెప్పుకొచ్చింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ "పద్మావత్'లో అవకాశం వచ్చినప్పుడు స్క్రిప్ట్ మొత్తం ఇవ్వమని దర్శకుడిని అడిగా. అందుకు ఆయన నిరాకరించాడు.సినిమాలో నా పాత్ర ఏంటని అడిగితే 'అద్దం ముందు ముస్తాబవుతున్న కథానాయికను చూసి హీరో ప్రేమలో పడతాడు' అంటూ ఒక్కలైన్‌లో కథ చెప్పాడు. ఆ సినిమా చూసినప్పుడు కూడా హీరోయిన్ సినిమా మొత్తం అద్దం ముందే కూర్చొని కనిపిస్తుంది. దాంతో ఆయన చెప్పిన మాటలు నిజమే అనిపించాయి. హీరోయిన్ల విషయంలో దర్శకుల ఆలోచనా విధానం ఇలా ఉంటే ఏ దర్శకుడితో పనియాలి' అంటూ కంగనా రనౌత్ ప్రశ్నించింది.

# ఈ కాలంలోనూ ఇలా చేస్తే ఎలా మలైకా?



సామాన్యులైనా సెలబ్రిటీలు అయినా సరే మనుషులే. కాబట్టి అబద్ధాలు చెప్పడం, మోసం చేయడం లాంటివి చేస్తుంటారు. ఈసారి బాలీవుడ్ ఐటమ్ బ్యూటీ మలైకా అరోరా.. అలాంటి ఓ పొరపాటు చేసి దొరికిపోయింది. దీంతో సోషల్ మీడియాలో పెద్ద చర్చ నడుస్తోంది. ఇంతకీ అసలేమైంది? ఏంటి విషయం? ఐటమ్ సాంగ్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న మలైకా అరోరాకు తెలుగులోనూ ఫ్యాన్స్ ఉన్నారు. ఎందుకంటే 'గబ్బర్ సింగ్' చిత్రంలో కెవ్వు కేక పాటలో డ్యాన్స్ చేసి ఇక్కడ కూడా క్రేజ్ సంపాదించుకుంది. చాన్నాళ్ల పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చిన మలైకా.. ఈ మధ్యనే మళ్లీ సాంగ్స్ చేస్తోంది. రీసెంట్‌గా థియేటర్లలో రిలీజైన 'థామా'లోనూ ఓ క్రేజీ సాంగ్ చేసింది. సరే ఇదంతా పక్కనబెడితే తాజాగా 50వ పుట్టినరోజు వేడుకల్ని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంది. సినిమా సెలబ్రిటీ.. బర్త్ డే సెలబ్రేట్ చేసుకోవడం, సెలబ్రిటీలు సందడి చేయడం సాధారణమే. అయితే మలైకా తన 50వ పుట్టినరోజు అని చెప్పింది. కానీ నెటిజన్లు మాత్రం ఆమె అబద్ధం చెబుతోందని అంటున్నారు. ఎందుకంటే గతంలో 2019లో 46వ బర్త్ డేని జరుపుకొంది. అంటే ఇప్పుడు 52వ ఏడాదిలోకి వస్తుంది. కానీ విచిత్రంగా కేక్‌పైన 50 అని నంబర్ కనిపించింది. వికీపీడియా లేని టైంలో ఇలాంటివి ఏమైనా చేశారంటే సరేలే అనుకోవచ్చు. ఇంత టెక్నాలజీ ఉన్న ఈ కాలంలోనూ ఇలాంటి రెండేళ్ల వయసు తగ్గించుకోవడం ఏంటోనని నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. మలైకా విషయానికొస్తే.. సల్మాన్ ఖాన్ సోదరుడు అ?ర్బాజ్ ఖాన్‌ని 1998లో పెళ్లి చేసుకుంది. కానీ 2017లో విడాకులు ఇచ్చేసింది.



# పరుగులు పెడుతోన్న పరమ్ సుందరి

'పరమ్ సుందరి'గా తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది యువ కథానాయిక జాన్వీ కపూర్. ఆమె, బాలీవుడ్ కథానాయకుడు సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. 'పరమ్ సుందరి'గా తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది యువ కథానాయిక జాన్వీ కపూర్. ఆమె, బాలీవుడ్ కథానాయకుడు సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలో తుషార్ జలోటా తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ కేరళలో శరవేగంగా జరుగుతున్నట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా సెట్స్ నుంచి ఓ ఫొటోను పంచుకుంది జాన్వీ. దిల్లీకి చెందిన అబ్బాయి, కేరళ అమ్మాయికి మధ్య చిగురించిన ప్రేమకథ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. ఇందులో తొలిసారి కలిసి నటిస్తోన్న సిద్ధార్థ్, జాన్వీల జోడీ సినిమాకే ప్రధాన ఆకర్షణగా ఉండనున్నట్లు, త్వరలో టీజర్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. దినేశ్ విజన్ నిర్మిస్తున్న ఈ సినిమా జులై 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# పిల్లాడి ప్రవర్తనతో షాక్‌లో టాలీవుడ్ హీరోయిన్..

## ఎస్పీ చరణ్ రియాక్షన్ చూశారా?

హీరోయిన్ కాయదు లోహర్‌కు వింత అనుభవం ఎదురైంది. డ్రాగన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె తమిళ సరిగమప లిటిల్ ఛాంప్స్ సీజన్ 4కు హాజరైంది. అక్కడ పాటలు పాడే ఓ బుడ్డోడు హీరోయిన్‌ను హత్తుకుని ముద్దుల వర్షం కురిపించాడు. ఈ క్రమంలో హీరోయిన్ పెదాలపైనా ముద్దు పెట్టేందుకు ప్రయత్నించగా ఆమె తల పక్కకు తిప్పుకుంది. ఇది చూసిన జడ్జి ఎస్పీ చరణ్ ఏమీ చేయలేక చిరునవ్వు చిందించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షో టీఆర్పీ కోసం పిల్లలతో ఇలాంటి పనులు చేయించడం దారుణమని కామెంట్లు చేస్తున్నారు. మరికొందరేమో సోషల్ మీడియా వల్ల పిల్లలు చెడిపోతున్నారనడానికి ఇదే సాక్ష్యమంటున్నారు. తల్లిదండ్రులైనా పిల్లలు ఎలా నడుచుకోవాలనేది నేర్పిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పనులు చేసినప్పుడు నవ్వడానికి బదులు లాగి పెట్టి ఒక్కటిస్తే వారే దారికొస్తారని సలహా ఇస్తున్నారు.

### తెలుగులోనూ యాక్ట్ చేసిన హీరోయిన్

తమిళంలో ప్రసారమవుతున్న సరిగమప లిటిల్ ఛాంప్స్ నాలుగో సీజన్‌కు సింగర్ శ్వేతా మోహన్‌తో పాటు, దివంగత గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తనయుడు ఎస్పీ చరణ్ జడ్జిగా వ్యవహరిస్తున్నారు. హీరోయిన్ కాయదు లోహర్ విషయానికి వస్తే.. అస్సాం రాష్ట్రానికి చెందిన ఈ బ్యూటీ ముగిల్‌పేటె అనే కన్నడ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. పతనోపాతం నూట్టండుతో మలయాళంలో ప్రవేశించింది. అదే ఏడాది శ్రీవిష్ణు హీరోగా నటించిన అల్లూరి (2022) సినిమాతో తెలుగువారిని పలకరించింది. ప్రస్తుతం డ్రాగన్ సినిమా చేస్తోంది. లవ్ టుడే ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన ఈ సినిమా ఫిబ్రవరి 21న విడుదల కానుంది.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
12 బుధవారం 6-5-2026

# మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రజాసేవలో
# అంకితభావంతో పని చేస్తున్నారు

## రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు



**గండిపేట(క్రైం మిర్రర్):** మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ మెయిన్ రోడ్ పరమేష్ కేఫ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బి ఆర్ ఎస్ నాయకులు బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుం టూ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రావుల కోళ్ల నాగరాజు మాట్లాడుతూ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తూ రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రతి వర్గానికి చేరువైన నాయకురాలిగా గుర్తింపు పొందారని తెలిపారు. అలాగే ఆమె చేవెళ్ల చెల్లెమ్మగా ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ కార్యనిర్వాహక అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ వి.రాముడు యాదవ్ మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి నాయకత్వం, ప్రజలతో ఉన్న మమకారం, సేవా దృక్పథం పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్, కోశాధికారిశాంతి కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు పెంటయ్య యాదవ్, బండ్లగూడ టౌన్ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, మహమ్మద్ ఇస్మాయిల్ ,ఉదయ్ గౌడ్,నవీన్ కుమార్, సంతోష్ గౌడ్,చంద్రశేఖర్, మహేష్, ప్రసాద్, ఫక్రుద్దీన్, ఇంతియాజ్, శ్యాముల్, సామెల్, పి,మహేష్, మల్లీశ్వరి, రాజేష్, నాగరాజ్, రాజ్ కుమార్,గోవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పప్పీ, సుధాకర్, ఎం చందర్రావు, జి చంద్రశేఖర్, పి అస్మిన్ కుమార్, సంతోష్, యాదగిరి,ఏ వెంకటేష్,,సయ్యద్ అప్రోచ్,రాజ్ కుమార్, మాలిక్, సుబ్బారావ్, దామోదర్, పరశు రాం,యాదగిరి, పెంటయ్య టిల్లు, యు చంద్రశేఖర్, సుబ్బారావు,లక్ష్మణరావు, నాగరాజు, హైమద్, దేవి, స్వర్ణ సుగుణ, అప్రోచ్,చందు తదితర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# పేదల దుకాణాలు తొలగించే ముందు ప్రత్యామ్నాయం చూపించాలి

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మే 05 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ కాలనీ లో స్థానికుల ఫిర్యాదు మేరకు పర్యటించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు పేరుతో నిరుపేదల జీవనాధారాలను ఏకపక్షంగా తొలగించవద్దని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. నిరుపేదల దుకాణాలను తొలగించే ముందు వారికి ప్రత్యామ్నాయంగా మరో చోట వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించి అప్పుడే దుకాణాలు తొలగించాలని అధికారులకు సూచించారు. తెల్లవారగానే జేసీబీలు పెట్టి రోడ్ల పక్కన ఉన్న చిరు వ్యాపారుల షెడ్లు, తోపుడు బండ్లు కూల్చివేయడం సరికాదు" అని సి యం సి కమీషనర్ సృజన్ కి ఫోన్ లో మాట్లాడి ఎమ్మెల్యే అధికారులకు స్పష్టం చేశారు.దుకాణాలు తొలగించే ముందు వ్యాపారులకు తెలియపరచి నోటీసులు ఇవ్వడము, సరి అయినా గడువు ఇవ్వటం ద్వారా అందులో విలువైన వస్తువులు, పని ముట్లులు తీసుకొని జాగ్రత్త పరుచుకొంటారు, తద్వారా కొంత నష్టపోకుండా ఉంటారు అని అన్నారు. సమీపంలోనే వెండింగ్ జోన్ లేదా మార్కెట్ సమీపములో కేటాయించాలి. పునరావాసం కల్పించిన తర్వాతే పాత దుకాణాలను తొలగించాలి అని రోజువారీ కూలీపై ఆధారపడే కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి అని తెలిపారు, "అభివృద్ధి అవసరమే, కానీ పేదల పొట్ట కొట్టి కాదు. 'గౌరవప్రదమైన అభివృద్ధి' జరగాలి. ఆక్రమణలు తొలగించండి, కానీ ముందు వారికి బతుకుదెరువు చూపించండి" అని కృష్ణారావు సూచించారు.ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీనివాస్, ఉమావతి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి మూడు రాష్ట్రాల్లో అఖండ విజయం

### బండ్లగూడలో ఘన విజయోత్సవ సంబరాలు

### ఉత్సవాల్లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్



**గండిపేట(క్రైం మిర్రర్):** మూడు రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని బండ్లగూడ జాగీర్‌లో బీజేపీ అధ్యక్షులు కొండె మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో అర మైసమ్మ దేవాలయం సమీపంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుని విజయోత్సవాలను జరుపుకున్నారు. జై శ్రీరామ్, భారత్ మాతా కి జై నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా కిస్మత్ పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి దేశవ్యాప్తంగా పెరుగుతున్న ప్రజాభిమానమే ఈ ఘన విజయానికి కారణమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని తెలిపారు. దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్న బీజేపీపై ప్రజలు మరింత విశ్వాసం ఉంచుతున్నారని అన్నారు. ఇక రానున్న రోజుల్లో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా బీజేపీకి ప్రజల మద్దతు మరింతగా పెరిగి, పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. సబ్కా సాథ్, సబ్కా వికాస్ లక్ష్యంతో ప్రతి వర్గానికి న్యాయం చేస్తూ ముందుకు సాగుతున్న బీజేపీకి దేశవ్యాప్తంగా అప్రతిహత విజయాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా బీజేపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఇదే ఉత్సాహంతో ప్రజా సేవలో మరింత శక్తివంతంగా ముందుకు సాగుతామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమార్జున్ రెడ్డి, మహాలింగం, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, నర్సింగ్ రావు, నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పవన్ సాయి, ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, హర్షవర్ధన్ రెడ్డి, గోపి గౌడ్ భగవంత్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, భువనేశ్వరి, భాగ్య, శివలీల, వెంకటేష్, నాగరాజు రెడ్డి, గణేష్, ఈగ లక్ష్మణ్, నిరుడు కిరణ్, సందీప్ యాదవ్, సాయి రెడ్డి, ఉదయ్, సంజు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హతే ప్రామాణికం.. మూడు నెలల్లో పరిష్కారం!

## ప్రజా దర్బార్ వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభయం., సాదాబైనామాలకు 35 రోజుల్లోనే మోక్షం.. అక్రమాలకు తావులేదు





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుకు మూడు నెలల్లోపు పరిష్కారం చూపుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన పాల్గొని, బాధితుల నుంచి స్వయంగా విన్నపాలను స్వీకరించారు.

**భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ**

గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ తెచ్చిన తంటాలతో రైతులు పడుతున్న ఇబ్బందులను తాము 'భూ భారతి' ద్వారా తొలగిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా సాదాబైనామా దరఖాస్తులను అర్హత మేరకు రాబోయే 35 రోజుల్లో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అయితే, సాదాబైనామా పేరుతో ప్రభుత్వ భూములను కాజేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, అటువంటి దరఖాస్తులను తిరస్కరిస్తామని గట్టిగా హెచ్చరించారు.

**ప్రజల ముంగిటకే పాలన**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు, మహిళలు, నిరుద్యోగ యువత పక్షాన ప్రభుత్వం నిలబడుతుందని మంత్రి పునరుద్ఘాటించారు. ఇప్పటి వరకు నిర్వహించిన 7 క్లస్టర్ల పరిధిలో వచ్చిన పది వేల దరఖాస్తులలో 5 వేల వరకు ఇందిరమ్మ ఇళ్ల కోసమే రావడం ప్రజల అవసరాన్ని సూచిస్తోందని, వీటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ల తొలగింపు, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ , వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు తుది మెరుగులు





**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే :** మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ శివారులో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీ ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గుమస్తాల కాలనీలో చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.కాలనీకి వచ్చే ప్రధాన రహదారిని శు భ్రపరచడంతో పాటు, ఇరువైపులా చెత్తాచెదారం తొలగించి, గుంతలను పూడ్చి సమాంతరంగా మార్చాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా తీర్చిదిద్దడంతో పాటు, త్రీఫేజ్ విద్యుత్ సరఫరా, ప్రతి ఇంటికి ఎర్తింగ్, కరెంట్ మీటర్ల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్‌రెడ్డికి ఆదేశించారు.ప్రతి ఇంటికి నీటి సరఫరా సక్రమంగా ఉండేలా వాటర్ ట్యాంకులను నింపి పరీక్షించాలని, ఇంటి లోపలి వైరింగ్ పనులు, ట్యాప్ కనెక్షన్లు, బల్బులు వంటి మౌలిక సదుపాయాలను పూర్తిచేయాలని సూచించారు. ఎక్కడా ఓపెన్ డ్రైనేజీ లేకుండా, పైపులు పగిలిపోకుండా భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహా ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రారంభోత్సవానికి హాజరుకానున్న నేపథ్యంలో సభా వేదిక, ఇతర ఏర్పాట్లను సమగ్రంగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి కాలనీని ప్రారంభానికి సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఆర్డీఓ జి. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.